# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 10 మే, 2025 | సంపుటి : 04 / సంచిక : 98/ పేజీలు : 8 / వెల : రూ.5/-




సర్కార్ బడి పిల్లలకు గుడ్‌న్యూస్..



## జమ్ము కశ్మీర్‌లో..
# కాల్పుల మోత..


**డ్రోన్ దాడులకు పాక్ యత్నం**

పాకిస్తాన్ వక్రబుద్ధి మారలేదు. చీకటి కాగానే మరోసారి డ్రోన్ దాడులకు తెగబడింది. వరుసగా రెండో రోజు డ్రోన్ దాడులకు తెగబడింది. జమ్మూ, సాంబ, పఠాన్‌కోట్ ప్రాంతాల్లో డ్రోన్ దాడులకు పాల్పడినట్టు జాతీయ మీడియా పేర్కొంది. వాయుసేన సమర్థంగా తిప్పికొట్టినట్టు తెలిపింది.

2

## జవాన్ మురళీ నాయక్‌కు సీఎం చంద్రబాబు, లోకేష్
# నివాళులు

జమ్ముకశ్మీర్‌లో తెలుగు జవాన్ మురళీనాయక్ వీరమరణం పొందాడు. మురళీనాయక్ మృతిపట్ల సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నివాళులర్పించారు.







## ఏపీ హైకోర్టు ఆదేశాలు
# ఉల్లంఘన..

**డిప్యూటీ కలెక్టర్‌కు సుప్రీంకోర్టు డిమోషన్**


**దిల్లీ:** కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన అధికారికి సుప్రీం కోర్టు గట్టి షాక్ ఇచ్చింది. ఆయన హోదాను తగ్గిస్తూ కీలక తీర్పును వెలువరించింది. డిప్యూటీ కలెక్టర్ తాతా మోహన్‌రావును ఎమ్మార్వోగా డిమోట్ చేస్తూ జస్టిస్ బీఆర్ గవాయి ధర్మాసనం తీర్పు వెలువరించింది. గతంలో ఏపీ హైకోర్టు ఆదేశాలు ఉల్లంఘించిన మోహన్ రావుపై చర్యలు తీసుకోవాలంటూ ఏపీ సీఎస్‌కు ఆదేశాలు ఇచ్చింది. అధికారులు చట్టానికి అతీతులమనే భావన తగదని ఈ సందర్భంగా జస్టిస్ గవాయి ధర్మాసనం వ్యాఖ్యానించింది. గతంలో గుంటూరు తహసీల్దారుగా పనిచేసిన తాతా మోహన్‌రావుకు గుంటూరులోని ఒక ప్రాంతంలో ఆక్రమణలను తొలగించవద్దని 2013 డిసెంబర్ 11న హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే, హైకోర్టు ఆదేశాలను ఆయన ఉల్లంఘించి 2014లో ఆక్రమణల్ని తొలగించారు. దీంతో ప్రస్తుతం డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన మోహన్ రావుకు హైకోర్టు రెండు నెలలు జైలు శిక్ష విధించింది. హైకోర్టు తీర్పును ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. ఆ పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన మోహన్‌రావుకు తహసీల్దార్‌గా డిమోషన్ కల్పిస్తూ ఆదేశాలు జారీచేసింది.

## పేదరికం వల్ల చదువుకోలేని పరిస్థితి..
# రాకూడదు..!!

**అండదండలు లేక ఎంతో మంది యువత కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం**

- హంద్రీనీవా పనులను పరిశీలించి...అక్కడ జరుగుతున్న పనుల తీరును గమనించిన సీఎం..
- సమాజాన్ని ఆసరా చేసుకొని బాగుపడిన వారు ఆలోచించాలి..ఇంకా ఎంతోమంది పేదరికంలో ఉన్నారు
- పేదవాళ్లను పైకి తీసుకొచ్చేందుకు తమ పరిధిలో చేయూత ఇవ్వాలి
- కింద స్థాయిలో ఉన్న 20శాతం మందికి అండగా నిలుద్దాం...సూచనలు, సలహాలే కాదు..
- అవసరమైతే కాస్త డబ్బు ఖర్చు చేద్దాం.. ఆర్థిక అసమానతలు తగ్గించడమే మా ప్రభుత్వ లక్ష్యం
- పేదవాడు ఆకలితో ఉంటే సమాజానికి మంచిది కాదు. వారి జీవితాల్లో వెలుగులు రావాలి
- సరైన సమయంలో సరైన గైడెన్స్ ఉంటేనే జీవితంలో పైకి రాగలం..
- వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అందుబాటులోకి తెచ్చాం..
- పనుల కోసం మీరు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు
- 2029 నాటికి పేదరికం లేని సమాజమే నా లక్ష్యం..ఆర్థిక అసమానతలను తగ్గిస్తాం
- మురళీ నాయక్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుంది
- దేశాన్ని రక్షించగలిగిన సమర్థత ఉన్న నాయకుడు మోదీ ఒక్కరే..మన దేశం.. ఉగ్రవాదానికి వ్యతిరేకం
- ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను మట్టుబెట్టిన ప్రభుత్వం కేంద్రంలో ఉంది : సీఎం చంద్రబాబు





**అనంతపురం:** పేదరికం వల్ల ఎవరికీ చదువుకోలేని పరిస్థితి రాకూడదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అండదండలు లేక ఎంతో మంది యువత కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాలో హంద్రీనీవా పనులను పరిశీలించిన సీఎం.. అక్కడ జరుగుతున్న పనుల తీరును గమనించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. "సమాజాన్ని ఆసరా చేసుకొని బాగుపడిన వారు ఆలోచించాలి. ఇంకా ఎంతోమంది పేదరికంలో ఉన్నారు. పేదవాళ్లను పైకి తీసుకొచ్చేందుకు తమ పరిధిలో చేయూత ఇవ్వాలి. కింద స్థాయిలో ఉన్న 20శాతం మందికి అండగా నిలుద్దాం. సూచనలు, సలహాలే కాదు.. అవసరమైతే కాస్త డబ్బు ఖర్చు చేద్దాం. ఆర్థిక అసమానతలు తగ్గించడమే మా ప్రభుత్వ లక్ష్యం" అని అన్నారు. "పేదవాడు ఆకలితో ఉంటే సమాజానికి మంచిది కాదు. వారి జీవితాల్లో వెలుగులు తెచ్చేవరకు మీతోనే ఉంటా. కష్టపడి చదువుకుని పైకి వచ్చినవారు ఎంతోమంది ఉన్నారు. సరైన సమయంలో సరైన గైడెన్స్ ఉంటేనే జీవితంలో పైకి రాగలం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అందుబాటులోకి తెచ్చాం. పనుల కోసం మీరు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. 2029 నాటికి పేదరికం లేని సమాజమే నా లక్ష్యం. ఆర్థిక అసమానతలను తగ్గిస్తాం. టెక్నాలజీ సరిగా వాడుకుంటేనే మనం ముందుకెళ్లగలం" అన్నారు. శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన జవాన్ మురళీ నాయక్ వీర మరణం పట్ల ..2వ పేజీలో

# నా జీతం.. మీ జీవితం కోసం..

**: పవన్ కల్యాణ్ గొప్ప మనసు**

## తన వేతనం మొత్తాన్ని అనాథ బిడ్డల సంక్షేమానికి వినియోగిస్తా..

- 42 మంది అనాథ పిల్లలకు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున రూ.2,10,000 ఆర్థిక సాయం అందజేత
- తన వేతనంలో మిగిలిన మొత్తాన్ని సైతం వారి బాగోగులు చూసేందుకే ఖర్చు చేయనున్నాం
- పిఠాపురం నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో ఎమ్మెల్యేగా నన్ను గెలిపించారు
- వారి ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధితోపాటు సమస్యలను పరిష్కరించడం నా బాధ్యత
- నియోజకవర్గం పరిధిలో తల్లిదండ్రులను కోల్పోయిన బిడ్డల భవిష్యత్తు కోసం ఇస్తా...
- పదవి ఉన్నంతకాలం వచ్చే జీతం మొత్తాన్ని ఆ బిడ్డల సంక్షేమానికి వినియోగిస్తా...
- ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక వేతనం తీసుకోకూడదని నిర్ణయించుకున్నా..
- ప్రతి నెలా ఈ సాయం వారి ఇళ్ల వద్దే అందించేలా ఏర్పాట్లు చేశారు
- ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలన్న భావనతోనే వేతనం తీసుకున్నాను..

2లో

**మంగళగిరి:** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. తన వేతనం మొత్తాన్ని అనాథ బిడ్డల సంక్షేమానికి వినియోగించనున్నట్లు ప్రకటించారు. శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గానికి చెందిన 42 మంది అనాథ పిల్లలకు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున రూ.2,10,000 ఆర్థిక సాయాన్ని అందించారు. తన వేతనంలో మిగిలిన మొత్తాన్ని సైతం వారి బాగోగులు చూసేందుకే ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "పిఠాపురం నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో ఎమ్మెల్యేగా నన్ను గెలిపించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధితోపాటు సమస్యలను పరిష్కరించడం నా బాధ్యత. పిఠాపురం ప్రజలు ఇచ్చిన అధికారం ద్వారా వచ్చిన వేతనాన్ని అక్కడే వినియోగించాలని నిర్ణయించుకున్నా. ఇందులో భాగంగా నియోజకవర్గం పరిధిలో తల్లిదండ్రులను కోల్పోయిన బిడ్డల భవిష్యత్తు కోసం ఇస్తా. పదవి ఉన్నంతకాలం వచ్చే జీతం మొత్తాన్ని ఆ బిడ్డల సంక్షేమానికి వినియోగిస్తా" అని ప్రకటించారు. ఇందులో భాగంగా శుక్రవారం అందుబాటులో ఉన్న 32 మందికి స్వయంగా సాయాన్ని అందజేసిన పవన్.. మిగతా పది మందికి జిల్లా యంత్రాంగం ద్వారా ఆ మొత్తాన్ని అందిస్తామని తెలిపారు. ప్రతి నెలా ఈ సాయం వారి ఇళ్ల వద్దే అందించేలా ఏర్పాట్లు చేశారు. "ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక వేతనం





**ప్రధాని మోదీతో..**

# త్రివిధ దళాధిపతులు భేటీ

- భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది
- గత వారం ముగ్గురు త్రివిధ దళాల అధిపతులతో వరుసగా
- మూడు రోజులపాటు ప్రధాని మోదీ సమావేశం
- పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద
- స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత్ దాడులు
- ఈ దాడులకు ఆపరేషన్ సిందూర్ అని ప్రధాని పేరు పెట్టారు..
- ఈ నేపథ్యంలో భారత్‌పై పాక్ ఎదురు దాడికి దిగింది
- భారత్, పాక్ సరిహద్దుల్లోని పంజాబ్, జమ్మూ, కశ్మీర్‌లోని
- పలు ప్రాంతాలపై డ్రోనులు, క్షిపణులతో దాడికి దిగింది
- పాక్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంది..
- ఇరు దేశాల మధ్య సంబంధాలు ఉప్పు నిప్పుగా మారాయి
- పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాదులను అంతమొందించింది

..2వ పేజీలో

సూర్య
శనివారం 10 మే, 2025

# ప్రధాని మోదీతో త్రివిధ దళాధిపతులు భేటీ

**భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిత్త వాతావరణం నెలకొంది**
**గత వారం ముగ్గురు త్రివిధ దళాల అధిపతులతో వరుసగా మూడు రోజులపాటు ప్రధాని మోదీ సమావేశం**
**పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత్ దాడులు**
**ఈ దాడులకు ఆపరేషన్ సిందూర్ అని ప్రధాని పేరు పెట్టారు..ఈ నేపథ్యంలో భారత్‌పై పాక్ ఎదురు దాడికి దిగింది**
**భారత్, పాక్ సరిహద్దుల్లోని పంజాబ్, జమ్మూ కశ్మీర్‌లోని పలు ప్రాంతాలపై డ్రోనులు, క్షిపణులతో దాడికి దిగింది**
**పాక్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంది.. ఇరు దేశాల మధ్య సంబంధాలు ఉప్పు నిప్పుగా మారాయి**
**పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాదులను అంతమొందించింది**

**మంగళవారం అర్ధరాత్రి తర్వాత పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత్ దాడులు నిర్వహించింది. ఈ దాడులకు ఆపరేషన్ సిందూర్ అని ప్రధాని మోదీ పేరు పెట్టారు.**

**న్యూఢిల్లీ :** భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిత్త వాతావరణం నెలకొంది. అలాంటి వేళ త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. శుక్రవారం న్యూఢిల్లీలోని ప్రధాని మోదీ నివాసంలో వారంతా భేటీ అయ్యారు. అయితే గత వారం ముగ్గురు త్రివిధ దళాల అధిపతులతో వరుసగా మూడు రోజులపాటు ప్రధాని మోదీ సమావేశమయ్యారు. కానీ శుక్రవారం మాత్రం వీరంతా కలిసి ప్రధాని మోదీతో సమావేశం కావడం గమనార్హం. ఈ భేటీకి జాతీయ భద్రతా సలహాదారుడు అజిత్ దోవల్ సైతం హాజరయ్యారు. బుధవారం తెల్లవారుజామున పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత్ దాడులు నిర్వహించింది. ఈ దాడులకు ఆపరేషన్ సిందూర్ అని ప్రధాని పేరు పెట్టారు. ఈ



నేపథ్యంలో భారత్‌పై పాక్ ఎదురు దాడికి దిగింది. ఆ క్రమంలో భారత్, పాక్ సరిహద్దుల్లోని పంజాబ్, జమ్మూ కశ్మీర్‌లోని పలు ప్రాంతాలపై డ్రోనులు, క్షిపణులతో దాడికి దిగింది. వీటిని భారత్ తిప్పి కొట్టిన సంగతి తెలిసిందే. కాగా, ఈ భేటీలో చర్చించే అంశాలపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. మరోవైపు భారత్, పాక్ సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడులకు దిగుతున్న పాక్ బలగాలను తిప్పిగొట్టేందుకు అవసరమైతే సరిహద్దు టెరిటోరియల్ ఆర్మీని రంగంలోకి దించాలని సైన్యం నిర్ణయించింది. ఇందులో నమోదు చేసుకున్న అధికారులు, సిబ్బందిని పిలిపించేందుకు భారత ఆర్మీ చీఫ్‌కు అధికారం కల్పించింది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న నేపథ్యంలో భారత ఆర్మీకి ప్రత్యేక అధికారాలను కేంద్రం కట్టబెట్టిన సంగతి తెలిసిందే.

ఏప్రిల్ 22వ తేదీన జమ్మూ కశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు దాడులకు తెగబడ్డారు. ఈ కాల్పుల్లో మొత్తం 26 మంది మరణించారు. ఈ ఘటన వెనుక పాకిస్థాన్ ఉందనే సాక్ష్యాలను భారత్ సంపాదించింది. దీంతో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే పాక్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు ఉప్పు నిప్పుగా మారాయి. ఆ క్రమంలో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాదులను అంతమొందించింది. దీనికి ప్రతిగా బుధవారం రాత్రి భారత్ సరిహద్దులోని భూభాగంపై డ్రోనులు, క్షిపణులతో దాడి చేసింది. ఈ దాడిని భారత్ తిప్పికొట్టింది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న సమయంలో.. త్రివిధ దళాదిపతులతో ప్రధాని మోదీ సమావేశం కావడం చర్చనీయాంశమైంది.

## పేదరికం వల్ల చదువుకోలేని పరిస్థితి రాకూడదు..!!

**(మొదటిపేజి తరువాయి)** సీఎం చంద్రబాబు సభలో రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మురళీ నాయక్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. "దేశాన్ని రక్షించగలిగిన సమర్థత ఉన్న నాయకుడు మోదీ ఒక్కరే. మన దేశం.. ఉగ్రవాదానికి ఎప్పటికీ వ్యతిరేకం. ప్రజాస్వామ్యంలో ఉగ్రవాదానికి స్థానం లేదు. ప్రపంచంలో ఉగ్రవాదానికి చోటులేదని మోదీ ఏనాడో చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను మట్టుబెట్టిన ప్రభుత్వం కేంద్రంలో ఉంది. సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. దేశానికి సేవ చేసేందుకు యువత సైన్యంలో చేరుతున్నారు. సైన్యానికి మనమంతా అండగా ఉంటూ.. వారి పోరాటానికి మద్దతు ఇవ్వాలి" అని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

## జమ్ము కశ్మీర్‌లో కాల్పుల మోత..

**డ్రోన్ దాడులకు పాక్ యత్నం**

**పాకిస్తాన్ వక్రబుద్ధి మారలేదు. చీకటి కాగానే మరోసారి డ్రోన్ దాడులకు తెగబడింది. వరుసగా రెండో రోజు డ్రోన్ దాడులకు తెగబడింది. జమ్మూ, సాంబ, పఠాన్‌కోట్ ప్రాంతాల్లో డ్రోన్ దాడులకు పాల్పడినట్టు జాతీయ మీడియా పేర్కొంది. వాయుసేన సమర్థంగా తిప్పికొట్టినట్టు తెలిపింది.**



పాకిస్తాన్ వక్రబుద్ధి మారలేదు. చీకటి కాగానే మరోసారి డ్రోన్ దాడులకు తెగబడింది. వరుసగా రెండో రోజు డ్రోన్ దాడులకు తెగబడింది. జమ్మూ, సాంబ, పఠాన్‌కోట్ ప్రాంతాల్లో డ్రోన్ దాడులకు పాల్పడినట్టు జాతీయ మీడియా పేర్కొంది. వాయుసేన సమర్థంగా తిప్పికొట్టినట్టు తెలిపింది. ఇప్పటికే జైసల్మేర్, అంబాలా, పంచకుల ప్రాంతాల్లో బ్లాక్ అవుట్ కొనసాగుతోంది. మరోవైపు దాడులను ఉపేక్షించేది లేదని భారత్ ఇప్పటికే హెచ్చరికలు చేసింది. ఇదిలా ఉంటే జమ్మూ కశ్మీర్‌లో పూర్తిగా బ్లాక్ అవుట్ కొనసాగుతోంది. ఈ మేరకు ఆ రాష్ట్ర సీఎం ఒమర్ అబ్దుల్లా ట్వీట్ చేశారు. నగరం మొత్తం సైరన్ల మోత వినిపించిందని తెలిపారు. తాను ఉన్న ప్రాంతంలో ఫిరంగి పేలిన శబ్దం, పేలుళ్లు వినిపిస్తున్నాయని ట్వీట్ చేశారు. జమ్మూ ప్రజలు ఇళ్లల్లోనే ఉండాలని ఆయన కోరారు. రాబోయే కొన్ని గంటల పాటు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. అలాగే వదంతులను నమ్మొద్దని, నిరాధార వార్తలు ప్రచారం చేయొద్దన్నారు.

## నా జీతం.. మీ జీవితం కోసం..

**(మొదటిపేజి తరువాయి)** తీసుకోకూడదని నిర్ణయించుకున్నా. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలన్న భావనతోనే వేతనం తీసుకున్నాను. వేతనం రూపంలో తీసుకున్న ఆ మొత్తాన్ని నన్ను గెలిపించిన పిఠాపురం నియోజకవర్గం పరిధిలో కన్నవారు దూరమైన పిల్లల భవిష్యత్తు కోసం, వారి చదువులకు ఖర్చు చేయాలనుకున్నా. ప్రభుత్వం, పదవి ఉన్నంతకాలం జీతం మొత్తం అనాథ బిడ్డల సంక్షేమానికి వినియోగిస్తాను" అని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ చైత్ర వర్షిణి తదితరులు పాల్గొన్నారు.

## సీఐడీ విచారణకు సజ్జల

**వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి.. సీఐడీ విచారణకు హాజరయ్యారు. మంగళగిరి టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో సజ్జలపై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే.**

**గుంటూరు :** మంగళగిరి టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసులో వైసీపీ నేత, అప్పటి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఈరోజు (శుక్రవారం) ముందు విచారణకు హాజరయ్యారు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో సజ్జలపై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి విచారణకు రావాల్సిందిగా సజ్జలకు సీఐడీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో ఈరోజు గుంటూరు సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి విచారణకు హాజరయ్యారు సజ్జల. సజ్జలతో పాటు దేవినేని అవినాష్ కూడా విచారణకు హాజరయ్యారు. మరోవైపు సజ్జల విచారణ నేపథ్యంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజిని, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి సీఐడీ కార్యాలయం వద్దకు వచ్చారు. దీంతో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సీఐడీ కార్యాలయం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. కాగా.. 2021 అక్టోబరు 19న మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ అల్లరి మూకలు దాడికి తెగబడటం తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. పార్టీ కార్యాలయంలోకి ప్రవేశించిన వైసీపీ శ్రేణులు విధ్వంసం సృష్టించింది. వైసీపీ మూకల దాడిపై టీడీపీ నేతలు పోలీసులను ఆశ్రయించారు. అయితే వీరి ఫిర్యాదును అప్పటి ప్రభుత్వంలోని పోలీసులు పట్టించుకున్న పాపాన పోలేదు. తిరిగి తెలుగు తమ్ముళ్లపైనే కేసులు పెట్టారు కూడా. ఇక వైసీపీ ప్రభుత్వం పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంగళగిరి అటాక్‌పై సర్కార్ దృష్టి పెట్టింది. ఈ వ్యవహారాన్ని సీఐడీకి అప్పగించింది. ఈ దాడికి సంబంధించి విచారణను వేగవంతం చేసిన సీఐడీ పలు కీలక ఆధారాలను సేకరించింది. అనేక మందిని అరెస్ట్ చేయడంతో పాటు పలువురిని విచారించారు కూడా. విచారణలో భాగంగా ఈ దాడి వెనక సజ్జల రామకృష్ణారెడ్డి, దేవినేని అవినాష్ పాత్ర ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఈ కేసులో సజ్జలను ఏ1గా చేర్చారు. అలాగే సజ్జల, అవినాష్‌లకు విచారణకు రావాల్సింది సీఐడీ నోటీసులు జారీ చేసింది. ఈరోజు విచారణకు రావల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారు. దీంతో కాసేపటి క్రితమే సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు దేవినేని అవినాష్ సీఐడీ విచారణకు హాజరయ్యారు. మంగళగిరి కార్యాలయంపై దాడికి సంబంధించి పలు ప్రశ్నలు సంధించనుంది సీఐడీ. మరి సీఐడీ విచారణకు సజ్జల సహకరిస్తారా.. ఏ మేరకు సమాధానాలు చెబుతారో చూడాలి మరి.

## జవాన్ మురళీ నాయక్‌కు సీఎం చంద్రబాబు, లోకేష్ నివాళులు

**జమ్ముకశ్మీర్‌లో తెలుగు జవాన్ మురళీనాయక్ వీరమరణం పొందాడు. మురళీనాయక్ మృతిపట్ల సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నివాళులర్పించారు.**

**అమరావతి :** భారత్ – పాక్ యుద్ధ భూమిలో తెలుగు జవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందాడు. రాష్ట్రానికి చెందిన తెలుగు జవాన్ యుద్ధ భూమిలో వీరమరణం పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ స్పందించారు. దేశ రక్షణలో మురళి నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, ఆయన చూపిన ధైర్యం, సాహసాలు రాష్ట్రానికే గర్వ కారణమంటూ ఎక్స్ వేదికగా మురళీ నాయక్‌కు సీఎం, మంత్రి నివాళులర్పించారు.

**చంద్రబాబు ట్వీట్... 'దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ శాసనసభ నియోజకవర్గం గోరంట్ల మండలానికి చెందిన మురళీ నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్‌కు నివాళు లు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని** తెలియజేస్తున్నాను' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.





'ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మన రాష్ట్రానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందడం నన్ను తీవ్ర ఆవేదనకు గురి చేసింది. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం గడ్డంతాండ పంచాయతీ కళ్లి తాండా గ్రామానికి చెందిన మురళీ నాయక్ చూపిన ధైర్య, సాహసాలు రాష్ట్రానికే గర్వకారణం. మురళీ నాయక్ పార్థివదేహానికి రాష్ట్ర ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తాం. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తాం' అని మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు. కాగా.. భారత్ – పాకిస్తాన్ మధ్య జరుగుతున్న ఉద్రిక్తతల్లో తెలుగు జవాన్ మురళీ నాయక్ నేలకొరిగాడు. శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన మురళీనాయక్ ఇండియన్ ఆర్మీలో పనిచేస్తున్నారు. నిన్న (గురువారం) రాత్రి యుద్ధ భూమిలో జవాన్ వీరమరణం పొందారు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మురళీనాయక్ మృతదేహాన్ని రేపు (శనివారం) స్వస్థలానికి తీసుకురానున్నారు.

## హైదరాబాద్‌లో హై అలర్ట్..

**శాంతి భద్రతలపై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం..!**

**హైదరాబాద్‌లో హై అలర్ట్ ప్రకటించారు.. పాక్–భారత్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో తెలంగాణలో శాంతిభద్రతలపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. మిస్ వరల్డ్ పోటీలకు వచ్చే అతిథుల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు భట్టి విక్రమార్క.**

హైదరాబాద్‌లో హై అలర్ట్.. పాక్–భారత్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో తెలంగాణలో శాంతిభద్రతలపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. మిస్ వరల్డ్ పోటీలకు వచ్చే అతిథుల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు భట్టి విక్రమార్క. శనివారం(మే 10) నుంచి హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్నాయి. చాలా



దేశాలకు చెందిన పోటీదారులు ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్నారు. అందాల పోటీలకు వచ్చిన అతిథులకు భద్రత కట్టుదిట్టం చేశారు పోలీసులు. భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో హైదరాబాద్‌లో హైఅలర్ట్ ప్రకటించారు అధికారులు. తెలంగాణలో శాంతిభద్రతలపై అధికారులతో హైలెవల్ మీటింగ్ నిర్వహించారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. మిస్ వరల్డ్ పోటీల కోసం వచ్చిన వారికి భారీ సెక్యూరిటీ కల్పించాలని ఆదేశించారు. మిస్ వరల్డ్ పోటీదారులు విడిది చేసే హోటల్స్‌లో మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని డీజీపీ జితేందర్‌కు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు చోటు చేసుకోకుండా భద్రత కట్టుదిట్టం చేయాలని భట్టివిక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌లో పౌరుల భద్రతపై.. డిఫెన్స్ మాక్ డ్రిల్‌పై సమీక్ష నిర్వహించారు ఉప ముఖ్యమంత్రి. ఇతర రాష్ట్రాల్లో ఉన్న తెలంగాణ వాసులు, విద్యార్థుల కోసం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని భట్టివిక్రమార్క తెలిపారు.

## సర్కార్ బడి పిల్లలకు గుడ్‌న్యూస్..

**ఇకపై 1 నుంచి 5 తరగతుల పిల్లలందరికీ బలే ఛాన్స్!**

**ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ బడుల్లో చదివే 1 నుంచి 5 తరగతుల విద్యార్థులకూ 2025–26 విద్యా సంవత్సరం నుంచి పాఠ్యపుస్తకాలతోపాటు నోట్ పుస్తకాలు కూడా అందించాలని తాజాగా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులందరికీ ఉచితంగా ప్రతీయేట..**

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ బడుల్లో చదివే 1 నుంచి 5 తరగతుల విద్యార్థులకూ 2025–26 విద్యా సంవత్సరం నుంచి పాఠ్య పుస్తకాలతో పాటు నోట్ పుస్తకాలు కూడా అందించాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటి వరకూ 6 నుంచి 10 తరగతులు చదివు విద్యార్థులకే మాత్రమే రాష్ట్ర



ప్రభుత్వం టెక్స్ట్ బుక్స్‌తోపాటు నోట్ బుక్స్ కూడా అందిస్తోంది. అయితే ఈ విద్యా సంవత్సరం నుంచి వీటితోపాటు ప్రాథమిక పాఠశాలల్లో చదివే 1 నుంచి ఐదు తరగతుల విద్యార్థులకు కూడా నోట్ బుక్స్ పంపిణీ చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వం తాజా నిర్ణయం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 8.60 లక్షల మంది నిరుపేద విద్యార్థులు ప్రయోజనం పొందనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా తాజాగా వివరాలను వెల్లడించారు. ప్రభుత్వ బడుల్లో చదివే ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు 3 నోట్ బుక్స్, 3 నుంచి 5 తరగతులు చదివే విద్యార్థులకు నాలుగు నోట్‌బుక్స్ చొప్పున పంపిణీ చేయనున్నారు. పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్‌లతోపాటు ఈ ఏడాది కొత్త విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు అదనంగా నోట్ బుక్స్ కూడా అందించనున్నారు. మే 15 నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు పుస్తకాలను సరఫరా చేయనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఇటీవల విద్యా శాఖ తీసుకున్న మరికొన్ని ముఖ్య నిర్ణయాలు ఇవే.. ఇకపై ప్రతి ఏడాది జూన్ 9న పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరుగుతుంది. జూన్ 6 నుంచి బడిబాటతోపాటు అదే రోజు మెగా పీటీఎం పేరిట తల్లిదండ్రుల సమావేశం కూడా నిర్వహించనున్నారు. ప్రస్తుతం ఖాన్ అకాడమీ ద్వారా మోడల్ స్కూళ్లు, కేజీబీవీల్లో 6 నుంచి 12వ తరగతి వరకు గణితం, సైన్స్ సబ్జెక్టులను ఆన్‌లైన్ పాఠాలు నేర్పుతున్నారు నడుపుతోంది ఉంది. దాన్ని మిగిలిన అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విస్తరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ అకాడమీకి చెందిన ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ద్వారా నీట్, జేఈఈ కోచింగ్ కూడా ఉచితంగా విద్యార్థులు పొందే అవకాశం ఉంది. ప్రత్యేకావసరాల పిల్లల కోసం నడుస్తున్న పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపితే నిధులు మంజూరు చేస్తామని విద్యాశాఖ పేర్కొంది.

## భారత్-పాక్ ఉద్రిక్తతల వేళ..సైబర్ నేరగాళ్ల కొత్త దందా..

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సజ్జనార్ హెచ్చరిక!**

**భారత్–పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నేపథ్యంలో కొందరు కేటుగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ప్రజలను అప్రమత్తం చేశారు. కొందరు కేటుగాళ్లు తాము ఆర్మీ అధికారులమంటూ విరాళాల పేరుతో సందేశాలు పంపుతూ అమాయక ప్రజల నుంచి డబ్బు దోచుకుంటున్నారని ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. ఇలాంటి నకిలీ ఆర్మీ అధికారుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.**

దేశ ప్రజల కోసం ఓ వైపు భారత సైన్యం పాకిస్తాన్‌తో యుద్ధం చేస్తుంటే.. మరోవైపు కొందరు కేటుగాళ్లు వాళ్ల పేర్లు చెప్పి అమాయక ప్రజ నుంచి డబ్బులు దండుకుంటున్నారు. భారత్–పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ కొందరు కేటుగాళ్లు కొత్త మోసాని తెరలేపారు. తాము ఆర్మీ అధికారులమని, ఉద్రిక్తల నేపథ్యంలో తమకు ఆర్థిక సహాయం చేయాలని అమాయక ప్రజలకు మెసేజ్‌లు పంపుతూ, విరాళాల పేరుతో డబ్బులు దండుకుంటున్నారు. ప్రస్తుతం వెలుగులోకి వచ్చిన ఈ నయా మోసంపై తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) ఎండీ వీసీ సజ్జనార్ ప్రజలను అప్రమత్తం చేశారు. నకిలీ ఆర్మీ అధికారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలను సూచించారు. ఈ సందర్భంగా ఆయన తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్ట్ చేస్తూ ఇలా రాసుకొచ్చారు. భారత్–పాకిస్తాన్ ఉద్రిక్తల నేపథ్యంలో కొందరు కేటుగాళ్లు ఆర్మీ అధికారులమని చెప్పుకుంటూ విరాళాల కోసం ప్రజలకు మెసేజ్‌లు పంపుతున్నారని ఆయన తెలిపారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉండని.. అందువల్ల విరాళాలు ఇవ్వాలని మెసేజ్‌లో కేటుగాళ్లు ప్రజలను కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ మెసేజ్‌లు నిజమని నమ్మి కొంత మంది డబ్బులు చెల్లిస్తున్నారని ఆయన అన్నారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వీసీ సజ్జనార్ ప్రజలను సూచించారు.

# కలం పై దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

**-ఏ.పి.డబ్ల్యూ.జే.యఫ్**

**చౌడేపల్లి మే09 సూర్య న్యూస్ :** గత కొన్ని రోజులుగా పలు పత్రికా కార్యాలయాలు, పాత్రికేయులపై అటు అధికారులు, ఇటు పలువురు ప్రజాప్రతినిధులు దాడులకు తెగబడుతున్నారు. ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం అధికారులకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పని చేస్తున్న పాత్రికేయులకు రక్షణ లేకుండా పోతోంది. కలంపై దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టలాంటిది. ఆ విషయం తెలిసి కూడా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు తమ పరిమితులను దాటి ప్రవర్తిస్తున్నారు. అందులో భాగంగానే తాజాగా సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనంజయరెడ్డి ఇంటిలో పోలీసులు ఏకపక్షంగా సాదాలు నిర్వహించారు. దీన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండిస్తోంది. పత్రికా కార్యాలయాలు, పాత్రికేయులపై జరుగుతున్న దాడులు, సోదాల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఇకపై అలా జరగకుండా చూడాలని ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు స్థానిక తాహాశిల్దార్ కార్యాలయం లో జూనియర్ అసిస్టెంప్ భార్గవి కి వినతి పత్రం సమర్పించడమైనది. ఈ కార్యక్రమంలో నాగరాజ,మణిసింగ్,ఉత్తరాది హరిప్రసాద్, మురళీ, రమేష్, వెంకటేష్,కూరపర్తి శ్రీనివాసులు,చిన్నా తదితరులు పాల్గొన్నారు.

### కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను

# ప్రారంభించిన శ్రీనివాసరావు

**ఎన్టీఆర్ బ్యూరో మే 09 సూర్య న్యూస్ :** జిల్లా లోని వీరులపాడు మండలం లో గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతిభ గల క్రీడాకారులు వున్నారు.వారిని వెలుగులోకి



తీసుకువచ్చి క్రీడావకాశాలు పెంపొందించేందుకు కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయటం జరిగిందని వీరుల పాడు మండల పార్టీ అధ్యక్షుడు కొండ్రగుంట శ్రీనివాసరావు తెలిపారు.వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం జమ్మవరం గ్రామంలో జిల్లా పరిషత్ స్కూల్ గ్రౌండ్ నందు ప్రారంభమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వీరులపాడు మండలం అధ్యక్షుడు కొండ్రగుంట శ్రీనివాసరావు ఈ టోర్నమెంట్ ను ప్రారంభించారు.అనంతరం కొండ్రగుంట శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాల పరిపూర్ణ వికాసం ప్రతిష్టాత్మకంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) నిర్వహిస్తున్న"వికసిత్ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వారి పర్యవేక్షణలో నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య సహకారంతో ఈ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మే 9,10,11 వ తేదీల్లో జరిగే లీగ్ మ్యాచుల్లో తలపడేందుకు 20 జట్లు తలపడనున్నట్లు తెలిపారు.లీగ్ మ్యాచుల అనంతరం సెమీఫైనల్ ఫైనల్ మ్యాచ్ కూడా జరుగుతాయని విజేతలకు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య టోర్నమెంట్ కప్ తో పాటు నగదు బహుమతులు అందజేయటం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పంచాయతీ ఛాంపియన్స్ యర్రంరెడ్డి ప్రదీప్ కుమార్ ,కట్ట సునీల్, సింగి సురేష్, కొప్పుల రాము, ఆవుల దొడ్డి హనుమంతరావు,కారం శ్రీనివాసరావు లతో పాటు జమ్మవరం,బోడవాడ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

### జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు

# ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

**: జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్**

**చింతలపూడి మే 09 సూర్య న్యూస్ :** యుద్ధం సంబంధిత అసత్య ప్రచారాలను సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా




ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ హెచ్చరించారు. చింతలపూడి మండలం లో పోలీస్ స్టేషన్ ని సాధారణ తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా గ్రూపుల్లో అనర్థమైన సమాచారం ప్రచారం చేస్తే వాటి అడ్మిన్‌లపై కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన పక్షంలో వెంటనే డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని, సమాచారం అందిన 10 నిమిషాల వ్యవధిలో పోలీసులు స్పందించి విచారణ చేపడతారని హామీ ఇచ్చారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి పౌరుడు భాగస్వామిగా ఉండాలని, దేశ సమగ్రతకు భంగం కలిగించే మత విద్వేషాలు, అసత్య ప్రచారాలు చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించమని హెచ్చరించారు.గ్రామాలలో సారాని పూర్తిగా అరికట్టానికి కృషి చేస్తున్నాం.హెల్మెట్ అనేది బాధ్యత బరువు కాదు, హెల్మెట్ దరించని వారిపై కేసులు నమోదు చేస్తున్నాం.తల్లితండ్రులు తమ పిల్లలు హెల్మెట్ పెట్టుకోకపోతే హెచ్చరించాలి.ప్రతి ఒక్కరిలో హెల్మెట్ ఆవశ్యకత తెలియాలి.సీసీ కెమెరా ఏర్పాటు చేస్తున్నాము, అతి వేగంగా నడిపే వారిని గుర్తించి, వారిపై చర్యలు తీసుకుంటాం అని తెలియజేశారు.

### మిర్యాలగూడలో పలువురు జర్నలిస్టులు

# నల్ల బ్యాడ్జీలతో నిరసన

**మిర్యాలగూడ టౌన్ మే 09 సూర్య న్యూస్** మిర్యాలగూడలో పలువురు జర్నలిస్టులు సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంట్లో పోలీసులు అక్రమంగా సోదాలు




నిర్వహించడాన్ని ఖండిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే మీడియా పట్ల కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించటం అప్రజా స్వామికమన్నారు.ఎటువంటి సెర్చ్ వారెంట్ లేకుండా సాక్షి పత్రిక ఎడిటర్ ఇంట్లో పోలీసులు తనిఖీలు జరపటం కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేయటం. ఇది పత్రిక స్వేచ్ఛపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. పత్రికల్లో వచ్చే వార్తల పట్ల ప్రభుత్వాలు స్పందించాలి. సమస్య ఏదైనా ఉంటే సరి చేయాలి.అంతేకానీ తమకు వ్యతిరేకంగా కథనాలు రాస్తారా అంటూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అన్నారు.అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రాన్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఐరా లక్ష్యం

### ఐరా రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంపిక...ప్రతి జర్నలిస్టు స్వేచ్ఛగా వార్తలు రాయడం హక్కు..!

**ఐరా జాతీయ ప్రధాన కార్యదర్శి యలనాటి జాషువా**

**నంద్యాల మే 09సూర్య న్యూస్:** రాష్ట్రంలో ఫోర్త్ ఎస్టేట్ గా భావించే ప్రతి జర్నలిస్టు సభ్యుల సమస్యలను పరిష్కరించడమే ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఐరా) లక్ష్యమని నూతనంగా ఎంపికైన ఐరా రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు జయప్రకాష్ నారాయణ(జేపీ) అన్నారు.గురువారం నంద్యాల ఐరా కార్యాలయంలో ఐరా జాతీయ ప్రధాన కార్యదర్శి జహంగీర్ ఆదేశాల మేరకు జాతీయ కార్యదర్శి యలనాటి జాషువా ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సభ్యుల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు.ఇండియన్ రిపోర్టర్ అసోసియేషన్ మొదటి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికి ప్రతినిధులుగా ఎన్నికైన పి.జయప్రకాష్ నారాయణ,యం.శరత్ బాబు, విజయ్ బాబులతో సమావేశమై కమిటీ కార్యచరణ విషయంపై మాట్లాడుతూ ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జాతీయ కమిటీ తమకు రాష్ట్ర బాధ్యతలు అప్పగించడంతో జాతీయ అధ్యక్షులు మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి మహ్మద్ జహంగీర్ కు మరియు జాతీయ కమిటీ సభ్యులకు మరియు ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి జాతీయ కార్యదర్శి యలనాటి జాషువా బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియన్ రిపోర్టర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో




ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల సంక్షేమానికి నిష్పక్షపాతంగా కృషి చేస్తామని జర్నలిస్టుల న్యాయమైన కోరికలను హక్కులను సాధించేవరకు పోరాడుతామని రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు దశగా పోరాటం చేస్తామని, వర్కింగ్ జర్నలిస్టుల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు అలాగే పాత్రికేయ పిల్లలకు ఉచిత విద్య,వైద్యం, ఉచిత ప్రమాద బీమా సౌకర్యాలను కల్పించాలని అలాగే వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ సౌకర్యాన్ని సకాలంలో అందించే విధంగా కృషి చేస్తామని, 50 సంవత్సరాలు దాటిన పాత్రికేయులకు పెన్షన్ సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించే విధంగా పోరాడుతామని, ప్రతి జిల్లాలో మండలాల్లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు దశగా తమ వంతు కృషి చేస్తామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఐరా అధ్యక్షులు పి.జయప్రకాష్ నారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.శరత్ బాబు,రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ బాబు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేస్తూ ప్రతి జిల్లాలో ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ కమిటీలు వేసి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని వారు తెలిపారు. నంద్యాల జిల్లాకు అధ్యక్షులుగా సిఎం శ్రీని వాసులు (లెజెండ్ శ్రీను),మరియు ప్రధాన కార్యదర్శిగా పి.వి.రంగా రావును ఎన్నుకున్నం దుకు ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జాతీయ కమిటీకి మరియు జాతీయ అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి మహ్మద్ జహంగీర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


### అంగరంగ వైభవంగా దేగులపాడు...

# వివాహ వేడుకలు

**జగన్ పాలనలో ప్రజలు ప్రశాంతం:ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**

**రాయలసీమ కోఆర్డినేటర్ మే 09 సూర్య న్యూస్** కర్నూలు జిల్లా, చిప్పగిరి మండలం దేగులపాడు గ్రామంలో వైసీపీ నాయకుని కుమారుని వివాహ వేడుకలు శుక్రవారం





అంగరంగ వైభవంగా వివాహ వేడుకలకు పార్టీలకతీతంగా వైఎస్ఆర్సిపి, తెలుగుదేశం పార్టీల నాయకులు పెద్ద ఎత్తున హాజరై నూతన వధూవరులను ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ముఖ్య అతిథిగా సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ మాట చెబితే ప్రజలకు మాట తప్పకుండా నెరవేర్చిన ఘనత ఉన్న వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి కొనియాడారు.. మండలంలోని దేగులపాడు గ్రామంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు దేగులపాడు లింగన్న కుమారుని వివాహ వేడుకలకు ఎమ్మెల్యే విరుపాక్షి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే విరుపాక్షి కి కుటుంబీకులు ఘన స్వాగతం పలికి శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ దేగులపాడు జూటూరు మారయ్య, దేగులపాడు సర్పంచ్ నీలకంఠ, మాజీ సర్పంచ్ మల్లికార్జున, గుమ్మనూరు అంపయ్య,ధనుంజయ, తిమ్మాపురం నాగిరెడ్డి, చిప్పగిరి సర్పంచ్ గోవిందరాజులు, ఫర్టిలైజర్ యజమాని గోవిందరాజులు, నాగరాజు, తో పాటు తదితరులు పార్టీలకు అతీతంగా నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**సంజామల మే09 సూర్య న్యూస్:** విశ్వశక్తి అంతా రామనామంలో ఇమిడి ఉందని, అటువంటి రామనామంతో సమస్త జీవులు తరిస్తాయని విష్ణుకంటి క్షేత్రం పీఠాధిపతులు




శ్రీశ్రీశ్రీ రామ్మోహన్ స్వామి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా రామ్మోహన్ స్వామి భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. మూడు రోజుల పాటు కె.సిద్దారెడ్డి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి,రాజుకులాయి ,రాంప్రసాద్, అర్చకులు ముఖేష్ శాస్త్రి, మనోజ్ కుమార్, కృష్ణ బాబు, రాముడు, నాగేంద్ర, పుల్లప్ప, వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### బార్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుని స్థానానికి

# ఏ.జి.పి. బి.జయరాం విజయం

**గుంతకల్లు మే 09 సూర్య న్యూస్ :** గుంతకల్లు బార్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుని స్థానానికి ఏ.జి.పి. హేమాద్రి, జయరాం పోటీపడ్డారు. మొత్తం 92 ఓట్లు పోలు కాగా 6



ఓట్ల మెజార్టీతో హే మాద్రిని ఓడించారు. అలాగే బారసోసి యేషన్ సెక్రటరీ స్థానానికి శ్యామల, రమేష్ పోటీ చేసి 35 ఓట్ల మెజార్టీతో బి.రమేష్ విజయం సాధించారు. అలాగే వైస్ ప్రెసిడెంట్ ఎస్. వెంకటే శ్వర్లు, కోశాధికారి చంద్రశేఖర్, స్పోర్ట్స్ సెక్రటరీ తిమ్మప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎలక్షన్ ఆఫీసర్ గా సి వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎలక్షన్ ఆఫీసర్ గా వీర వరప్రసాద్ డిక్లరేషన్ అందించారు. అధ్యక్షులు కార్యదర్శులు విజయం సాధించినందుకు న్యాయవాదులు స్వీట్లు పంచి వారిని న్యాయవాదులు పూలదండలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు జడ్జి మంజుల కలిసి పరిచయ కార్యక్రమం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి, మహమ్మద్ యూనిస్, వి,నాగరాజు, ఈదురువలి,సి.గోపాలకృష్ణ,జై. సురేష్ కుమార్, ధనుంజయ,నాగ శేషు, చెన్నకేశవులు, ఆర్ బడేసాబ్,వెంకట్ నాయుడు, రవి కిరణ్, తదితర న్యాయవాదులు న్యాయవాదులకు అభినందనలు తెలిపి విజయోత్సవంలో పాల్గొన్నారు.

### మురళి నాయక్ త్యాగం దేశం

# ఎప్పటికీ మర్చిపోదు

**38వ వార్డు కౌన్సిలర్ తూర్పునాటి సావిత్రమ్మ**

**నంద్యాల మే 09సూర్య న్యూస్:** జమ్మూ కాశ్మీర్ సరిహద్దుల్లో పాకిస్తాన్ సైన్యంతో తలపడుతూ వీరభరణం పొందిన మన రాయలసీమ వాసి తెలుగు జవాన్ మురళి నాయక్ త్యాగం దేశం



ఎప్పటికీ మర్చిపోదని నంద్యాల వైకాపా 38 వార్డ్ కౌన్సిలర్ తూర్పునాట సావిత్రమ్మ పత్రిక ప్రకటన తెలిపారు వారు మాట్లాడుతూ శుక్రవారం వారు మరణించిన వీర జవాన్ మురళి నాయక్ కు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే ఆ భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కలిగించాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. భారతదేశ భద్రత కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచిత పోరాటం చేస్తూ యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# తలెత్తిన త్రాగునీరు సమస్య...పొలాలబాట పడుతున్న గ్రామస్తులు

**కడప /బద్వేల్ మే09 సూర్య న్యూస్** కడప జిల్లా అట్లూరు మండలం పాత అట్లూరు గ్రామంలో గత వారం రోజులుగా త్రాగునీటి కోసం గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత వారం రోజుల క్రితం గాలీ వానతో విద్యుత్ లేక మూడు రోజులుగా నీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం గత నాలుగు రోజులుగా మంచినీటి పథకం కోసం ఏర్పాటు చేసిన మోటారు సక్రమంగా పనిచేయకపోవడంతో నానా





ఇబ్బందులు పడుతున్నారు. రెండు రోజుల క్రితం మోటారు కాలిపోవడంతో సమస్య జటిలమైంది. అసలే వేసవికాలం గ్రామంలో దాదాపు 30 కుటుంబాలు నివాసం ఉంటున్నారు. గ్రామంలో ఎక్కువగా పాడిపశువులు ఉన్నాయి. ప్రతిరోజు పాడిపశువుల కోసం నీరు వినియోగం ఎక్కువగా ఉంటుంది త్రాగునీరు అందక వ్యవసాయ మోటార్లలను ఆశ్రయించి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటున్నారు గ్రామస్తులు. వెంటనే గ్రామసర్పంచ్,మండల అధికారులు స్పందించి గ్రామానికి తలెత్తిన నీటి ఎద్దడిని సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ గా మధార్ సాహెబ్

### మైనారిటీల సంక్షేమమే టీడీపీకి శిరోధార్యం

### ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న - ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల మే 09 సూర్య న్యూస్. :** మాచర్ల మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ గా 27వ వార్డు కౌన్సిలర్ షేక్ మధార్ సాహెబ్ ను కౌన్సిల్ సభ్యులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇప్పటి వరకు ఉన్న ఇంచార్జ్ చైర్మన్ రాజీనామాతో ఎక్స్అఫిషియో సభ్యుడిగా హాజరైన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమక్షంలోట వైస్ చైర్మన్ గా ఉన్న మధార్ సాహెబ్ ను ఇంచార్జ్ చైర్మన్ గా కౌన్సిలర్లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మధార్ సాహెబ్ ను నియోజకవర్గ పరిధిలోని టీడీపీ నాయకులు, అధికారులు, స్నేహితులు,బంధువులు ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు.





**మైనారిటీల సంక్షేమమే శిరోధార్యం..!**

మైనారిటీల సంక్షేమమే తెలుగుదేశం పార్టీకి శిరోధార్యమని ఎమ్మెల్యే జూలకంటి స్పష్టం చేశారు. మాచర్ల మున్సిపాలిటికి ఘన చరిత్ర ఉందని.., గతంలో ఎన్నడూ లేని విధంగా ముగ్గురు ముస్లింలను, ముగ్గురు వైశ్యులను మున్సిపల్ చైర్మన్లుగా ఎన్నుకున్న ఘనత తెలుగుదేశానికే దక్కుతోందని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో ముస్లింల హక్కు కోసం, వారి ఉన్నతి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నిత్యం ఆలోచిస్తూ ఉంటారని, గతంలో రద్దు చేసిన అనేక సంక్షేమ పథకాలను తిరిగి ఎన్డీఏ ప్రభుత్వంలో పునరుద్ధరించడం జరిగిందని గుర్తు చేశారు. 2024 ఎన్నికల హామీలో భాగంగా మధార్ ను చైర్మన్ చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని.., ఆ క్రమంలోనే ఇచ్చిన మాట కట్టుబడి నేడు చైర్మన్ గా మధార్ కు అవకాశం కల్పించడం జరిగిందని స్పష్టం చేశారు.

**పాలన గాడిన పడింది-ఎమ్మెల్యే జూలకంటి...** గత వైసీపీ పాలనలో మాచర్ల మున్సిపాలిటీ రూ.12 కోట్ల అప్పుల్లో ఉందని ఎమ్మెల్యే జూలకంటి వివరించారు. గడిచిన పదినెలలో దాదాపు 9 కోట్ల మేరకు అప్పులు తీర్చి.., రికార్డును బ్రేక్ చేసేలా పాలనను గాడిలో పెట్టారని మున్సిపల్ బాడీని, అధికారులను ఆయన అభినందించారు. ఇంకా రావాల్సిన బకాయిలను తక్షణమే వసూలు చేసి..మిగిలిన అప్పులు కూడా తీర్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలానే మున్సిపాలిటీ పరిధిలో ఆదాయ వనరులు పెరిగేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. పట్టణ పరిధిలో దాదాపు రూ. 3 కోట్లతో పట్టణ రోడ్లను ఆధునీకరింస్తున్నామని.., ఇంకా మిగిలిన రోడ్లకు రూ. 11 కోట్ల నిధులు అవసరమని తెలిపారు. నగరాన్ని ఆధునీకరించేందుకు అవసరమైన క్లినింగ్ యంత్రాలను కూడా కొనుగోలు చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, అధికారులు, చైర్మన్ మధార్ సాహెబ్ కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి పేషెంట్ షెడ్డును

# ప్రారంభించిన ఎమ్మెల్యే


**ఆలమూరు మే 09 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని పెదపళ్ల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవుట్ పేషంట్ విభాగం వద్ద వెయిటింగ్ షెడ్డును కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్ ప్రారంభించారు. ఓ ఎన్ జీ సి నిధుల నుంచి 10 లక్షల రూపాయలు మరియు మండల పరిషత్ నిధుల నుంచి 2 లక్షల రూపాయలతో ఈ షెడ్డు నిర్మాణం చేసినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ షెడ్డు నిర్మాణం వల్ల అవుట్ పేషంట్ వారికి ఇబ్బందులు తొలగనున్నాయని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### కన్నుల పండుగల

# మృత్యుంజయశ్వర స్వామి రథోత్సవం

**చౌడేపల్లి మే 09సూర్యన్యూస్ :** స్థానిక మృత్యుంజయశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రథోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. బలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ రథోత్సవం ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా జరుగుతుంది. ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకులు స్వామి వాళ్లకు విశేషా అలంకరణ నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను రథంలోకి తెచ్చి మడుగుతేరు నిర్వహించారు. అనంతరం రథానికి వివిధ రకాల పుష్పాలను అలంకరించి అంగరంగ వైభవంగా రథోత్సవాన్ని నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఆలయం వద్దకు చేరుకోవడంతో ఆలయంలో పండుగ వాతావరణం నెలకొంది. కడియాల మురళి, నానబాల గణేష్,పవన్ రాయల్, తదితరులు రథోత్సవంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చల్లని పానీయాలు అందించారు ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.



### ప్రజాదర్బార్ లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే సత్యానందరావు

**రావులపాలెం మే 09 సూర్య న్యూస్:** ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రజాదర్బార్ ను రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల వద్ద నుండి అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు. నేటి ప్రజాదర్బార్ కార్యక్రమంలో 230 అర్జీలు ప్రజల వద్ద నుండి స్వీకరించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా వినతులు,సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునే విధంగా సంబంధిత శాఖల అధికారులకు అర్జీలను అందజేస్తున్నట్లు చెప్పారు. రావులపాలెం కు చెందిన ఒక మహిళ సమస్యను ఎమ్మెల్యే కు విన్నవించుకోగా హుటాహుటిన పంచాయితీ కార్యదర్శిని పిలిపించి తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజాదర్బార్ లో ప్రజలు ఇచ్చిన అర్జీలకు పరిష్కారం చూపుతామని చూపుతామన్నారు.



# ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

### మే 12వ తేది నుండి మే 20వ తేది వరకు సప్లిమెంటరీ పరీక్షలు...మొదటి సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలు వ్రాయనున్న 10,779 మంది విద్యార్థులు

### ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలకు హాజరు కానున్న 3325 మంది విద్యార్థులు..42 పరీక్షా కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ:జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్

**నంద్యాల మే 09 సూర్య న్యూస్:** ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని డిఆర్ఓ ఛాంబర్ లో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిఐఓ సునీత, డిఈసి మెంబెర్స్ రామన్, కృష్ణయ్య, ప్రభాకర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 12వ తేది నుంచి 20వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉ.9.గం.ల నుండి మ.12.గం.ల వరకు మొదటి సంవత్సర పరీక్షలు, మ.2:30.గం.ల నుండి సా.5:30 గం.లకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి సంవత్సరంకు సంబంధించి జనరల్ విభాగంలో 10,192 మంది, వొకేషనల్ 587 మొత్తంగా 10,779 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి జనరల్ విభాగంలో 2,959 మంది, వొకేషనల్ 366 మొత్తంగా 3325 విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడం జరుగుతుందన్నారు. సప్లిమెంటరీ పరీక్షలను 42 పరీక్షా కేంద్రాల్లో (ప్రభుత్వ జూనియర్ కళాశాల-19, ఏపి మోడల్ స్కూల్స్-2, ప్రైవేటు అన్ఎయిడెడ్ జూనియర్ కళాశాలు-19) నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకు వైద్యశాఖ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఆశా, ఎఎన్ఎంలతో మెడికల్ కిట్స్ ఏర్పాటు చేయాలని వైద్య సిబ్బందిని డిఆర్ఓ ఆదేశించారు. పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు ఇబ్బంది లేకుండా బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్స్ మూసి ఉంచేలా చూడాలన్నారు. అదే విధంగా పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. సున్నిత/సమస్యాత్మక పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా పూర్తి అయిన తర్వాత పరీక్షా పత్రాలను ఎప్పటికపుడు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు.



# ఎమ్మెల్యే కాకర్ల పర్యటన



**సీతారామపురం మే0 9 సూర్య న్యూస్** సీతారామపురం మండ లంలో నేడు (శనివారం) ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ పర్యటన జరుగుతుందని టిడిపి మండల కమిటీ తెలిపారు. శనివారం ఉదయం సీతారామ పురం మండలంలోని సంజీవరెడ్డి నగర్ నుండి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ బైక్ ర్యాలీగా సీతారామపురం బస్టాండ్ సెంటర్ వరకు వస్తారని ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి కూటమి కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి మండల కమిటీ పేర్కొంది. బైక్ ర్యాలీ అనంతరం పంచాయతీల వారీగా టిడిపి కార్యకర్తలు నాయకులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు కమిటీ తెలిపింది.

### ప్రజల సమస్యల పరిష్కారమే

# ప్రజా దర్బార్ లక్ష్యం

### ప్రజా దర్బార్ లో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట మే 09సూర్య న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించిన ఎమ్మెల్యే నెహ్రూఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం గా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం కోసం చక్కని వేదిక ఏర్పాటు చేశారని అన్నారు. పలు సమస్యలపై వచ్చిన ప్రజలకు వాటికి సంబంధించినఅధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలు పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు), ఆళ్ల రవి కిషోర్, మండపాక అప్పన్న దొర, పడాల బాలాజీ, పోలిన సత్యనారాయణ, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



### వీరమరణం పొందిన జవాన్ మురళీనాయక్‌కి

# గాఢ సంతాపం

**కర్నూలు మే 09సూర్య న్యూస్:** దేశ భద్రత కోసం తన ప్రాణాలను అర్పించిన మురళీనాయక్ త్యాగాన్ని దేశం ఎన్నటికీ మరువదు అనిఈ విషాద సమయంలో ఆయన కుటుంబానికి భగవంతుడు శక్తిని,ధైర్యాన్ని ఇవ్వాలని రాయలసీమ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు బత్తిన నవీన్,చంద్రశేషర్ రెడ్డిలు కోరుకుంటున్నామన్నారు.భారతదేశం తన శక్తిని ప్రపంచానికి చూపించింది.ప్రతి భారతీయుడు ఒక్కటై ఒక్కటైన యుద్ధంలో పోరాడే సైనికుల కోసం ప్రార్థన చేస్తున్నారని అన్నారు. మన సైన్యం ధైర్యంగా, తెలివిగా శత్రు స్థావరాలను ధ్వంసం చేసిందనీ అన్నారు.భారత్ ఎప్పుడూ తలవంచదు, ఎప్పుడూ వెనుకడుగు వేయదనీ. శాంతి కోరుకుంటాం, కానీ అవసరమైతే దిమ్మ తిరిగే బలంతో సమాధానం చెబుతుందనీ అన్నారు.



### వీర జవాన్ మురళి నాయక్

# కుటుంబాన్ని పరామర్శ

### శ్రీ సత్య జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్

### వీర జవాన్ కుటుంబ సభ్యులతో వైయస్.జగన్ ఫోన్ ద్వారా పరామర్శ

**గోరంట్ల మే 09 సూర్య న్యూస్:** మండల పరిధిలోని గడ్డం తాండ పంచాయతీ కల్లి తాండ గ్రామంలో జ్యోతిబాయ్ శ్రీరాములు నాయక్ ఒక్కగా నొక్క కుమారుడు మురళి నాయక్ ఆపరేషన్ సింధూర్ భాగంగా దేశ రక్షణ కోసం ఉగ్రదాడిలో పోరాడి అమరుడైన మురళి నాయక్ దేశ ప్రజల రక్షణ కోసం, పాకిస్తాన్ సరిహద్దుల్లో ఐదు మంది ఉగ్రవాదులను అంతం చేసి, వీరమరణం పొందాడు.వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించడానికి శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ మండల వైసీపీ నాయకులతో కలిసి శుక్రవారం కల్లి తండా గ్రామానికి వెళ్లివీర జవాన్ మురళి నాయక్ తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని, వీర జవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఉషశ్రీ ఫోన్ చేసి మురళి నాయక్ కుటుంబాన్ని ఫోన్ ద్వారా వైయస్ జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్, మురళి నాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయ్ శ్రీరాం నాయక్ లతో మాట్లాడుతూ మీకు నేను ఉషమ్మ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# 340 సి రోడ్డు వెడల్పునకు భూమి యజమానులు సహకరించాలి

### మే 16 లోపల యజమానులు వారి డాక్యుమెంట్లు సమర్పించాలి:జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య

**కర్నూలు మే 09 సూర్య న్యూస్:** నగరం గుండా వెళ్లే 2.3 కిలోమీటర్ల పొడవైన నంబర్ 340- సి రోడ్డు వెడల్పు చేయు కార్యక్రమానికి సంబంధించిన భూ యజమానులు మున్సిపల్ కార్పొరేషన్ కు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య కోరారు.శుక్రవారం ఉదయం మున్సిపల్ కౌన్సిల్ హాల్ సమావేశం మందిరంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీ దామోదరం సంజీవయ్య సర్కిల్ నుండి నందికొట్కూరు రోడ్డు లో శ్రీ సాయి గార్డెన్స్ వరకు రోడ్డు వెడల్పులో ప్రభావితమయ్యే భవన మరియు స్థలము యజమానులతో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... నాలుగు నెలల క్రితం జరిగిన సమావేశం లో మీ అందరి కోరికపై 120 అడుగుల వెడల్పు ఉండాల్సిన రోడ్డును 100 అడుగుల రోడ్డుగా మార్చడానికి ప్రభుత్వాన్ని ఒప్పించడం జరిగిందని, కావున భవన , స్థలం యజమానులు వెంటనే తమకు సంబంధించిన డాక్యుమెంట్లను మున్సిపల్ కార్పొరేషన్ కి అందించి మున్సిపల్ అధికారులకు కు సహకరించాలని కోరారు. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో జరిగిన రివైజ్డ్ వాల్యుయేషన్ ( సబ్ రిజిస్టర్ కార్యాలయం వారి వాల్యుయేషన్ ) ప్రకారం ఖాళీ స్థలానికి టిడిఆర్ బాండ్ల రూపంలో మరియు భవనాలకు వాటి ప్లింత్ ఏరియా ను బట్టి ఆర్ అండ్ బి విభాగం వారు చేసే వ్యాల్యూషన్ బట్టి నగదు చెల్లించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ భూ యజమానులకు తెలియజేశారు. మే 16 లోపల యజమానులు వారికి సంబంధించిన డాక్యుమెంట్స్ ని సమర్పించినట్లయితే వాటిని వెంటనే స్క్రూటీనీ చేసి అప్రూవల్ చేయడం జరుగుతుందని , తదుపరి సర్వే చేసి రోడ్డును నిర్మించడం కూడా జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు.యజమానులు వీలైనంత త్వరగా డాక్యుమెంట్లను మున్సిపల్ కార్పొరేషన్ కు అందజేసి సహకరించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా కొంతమంది యజమానులు అడిగిన సమస్యలకు జాయింట్ కలెక్టర్ సమాధానమిచ్చారు. కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ... భూమి యజమానులకు అనుకూలంగా ప్రభుత్వాన్ని 100 అడుగుల వెడల్పు ఉండే విధంగా ఒప్పించడం జరిగిందని కావున వెంటనే సంబంధిత డాక్యుమెంట్లు కార్యాలయానికి ఆలస్యం లేకుండా అప్పగించి సహకరించవలసిందిగా కోరారు. ఇంతవరకు 90 మంది డాక్యుమెంట్లు సమర్పించారని, మిగిలిన వారు వెంటనే సంబంధిత డాక్యుమెంట్లు సమర్పించే చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. భూ యజమానుల అనుమానాలు , సమస్యలను సహృదయంతో పరిష్కరిస్తామని,ఎటువంటి అనుమానాలు లేకుండా డాక్యుమెంట్స్ ని సమర్పించినట్లయితే వేగంగా మిగిలిన పనులు చేస్తామని కమిషనర్ తెలియజేశారు.ఈ సమావేశానికి టౌన్ ప్లానింగ్ అధికారి ప్రదీప్ కుమార్ , భూ యజమానులు పాల్గొన్నారు.







EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### త్రాగునీటి సమస్యపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే
## పాదయాత్రలను జయప్రదం చేయండి

**ఆదోని (రూరల్) మే 09 సూర్య న్యూస్** మండలం లోని గ్రామాల్లో తీవ్రమైనటువంటి త్రాగునీటి సమస్య ఉందని ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ



ఆధ్వర్యంలో అధికారులకు ప్రభుత్వానికి విన్నవించుకున్నా, నిర్లక్ష్యంగా ఉన్నారని ప్రజలకు త్రాగునీరు అందించాల్సిన అధికారులు మాటలతో మాయ చేస్తున్నారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే లింగన్న విమర్శించారు. సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు వీరారెడ్డి, రామాంజనేయులు, ఉ చ్చిరప్ప, రామాంజనేయులు తో కలిసి మాట్లాడారు. ఆదోని మండలంలోని కుప్పగల్లు ఎస్ఎస్ ట్యాంక్, నెమలికల్ స్కీం ద్వారా గ్రామాలకు త్రాగునీరు సరఫరా కావలసి ఉంది. వారం నుంచి 10 15 రోజులైనా గ్రామాలకు త్రాగునీరు అందక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ మే 11వ తేదీన ఉదయం 7 గంటలకు పెద్ద తుంబలం లో పాదయాత్ర ప్రారంభమవుతుంది. మే 11,12 ,13 తేదీలలో మూడు రోజులపాటు 22 గ్రామాలలో పాదయాత్ర నిర్వహించి మే 14వ తేదీన ఆర్డబ్ల్యుఎస్ ఈఈ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## వాహన తనిఖీలు ముమ్మరంగా చేస్తున్న పోలీసులు


**మహబూబాబాద్ మే 09 సూర్య న్యూస్:** బయ్యారం మండల కేంద్రంలో జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకెన్ ఆదేశానుసారం సీఐ రవి కుమార్ ఆధ్వర్యంలో మండల



కేంద్రంలో, గంధంపల్లి, సత్య నారాయణపురంలో పోలీసులు వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. కొందరు ద్విచక్రవాహనాలు, కార్లకు ఎలాంటి నెంబర్ట్ లేకుండా లేదా ఇతర వాహనాల నెంబరు ప్లేట్లను తగిలించుకుని తిరుగుతున్నారనీ వాహన నిబంధనలు అతిక్రమిస్తూ కేసులు,జరిమానాల నుంచి తప్పించుకుంటున్న ఘటనలు పెరిగిపోవడంతో బయ్యారం పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. కొందరు మైనర్లు, యువకులు నెంబరు ప్లేట్లు లేకుండా ద్విచక్రవాహనాలతో తిరుగుతూ ట్రిబుల్ రైడింగ్, సెల్ఫోన్ రైడింగ్, ఓవర్ స్పీడ్ వంటి ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. మరో వైపు మద్యం సేవించి, అతివేగంతో రోడ్డు ప్రమాదాలు చేయటం వంటి తీవ్రమైన సంఘటనల్లో నిందితులు నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను ఉపయోగిస్తున్నారు. దీంతో ఆయా కేసుల్లో నేరస్థులను పట్టుకోవటం పోలీసులకు కష్టంగా మారింది. ఇటువంటి నేరాలకు పాల్పడుతున్న నిందితులకు చెక్ పెట్టేందుకు బయ్యారం పోలీసులు రంగంలోకి దిగారు. క్షుణ్ణంగా వాహనాలను తనిఖీ చేయటం ప్రారంభించారు. పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టగా నెంబర్లు లేని వాహనాలకు, హెల్మెట్ లేని వారికీ,ట్రిబుల్ రైడింగ్ చేస్తున్నా వాహనదారులకు ఫైన్ వేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ వాహన తనిఖీలలో ఎస్ఐ తిరుపతి,పిఎస్ఐ మౌనిక, కానిస్టేబుల్స్ మోహన్,వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, పాషా,దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహానందిలో పెళ్లి సందడి

**మహానంది మే 09 సూర్య న్యూస్ :** మహానంది క్షేత్రంలో శనివారం పెళ్లి సందడి నెలకొన్నది. సుమారు 20 పైగా వివాహాలు జరగడంతో ఆలయ ప్రాంగణం వధూవరుల



బంధుమిత్రులతో , భక్తులతో కళకళ లాడింది. పుణ్య స్థానాలు చేసేవారితో కోనేరులు నిండిపోయాయి. తెల్లవారుజాము నుంచే శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారికి అభిషేకం,అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. సిద్ధం వారి పెళ్లి లో నూతన వధూవరులైన పార్థసారథి లక్ష్మీ మౌనిక లను మహానంది మండల తెలుగుదేశం అధ్యక్షులు ఉల్లి మధు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నారాయణరెడ్డి, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నూతన లేబర్ కోడ్ రద్దు కోరుతూ
## ఈనెల 20నకార్మికుల సమ్మె

**జగ్గయ్యపేట మే09 సూర్య న్యూస్ :** హక్కులను హరిస్తున్న నూతన లాబర్ కోడ్ రద్దుకై ఈనెల 20వ తారీకు దేశవ్యాప్తంగా జరగబోతున్న కార్మికుల సమ్మె జయప్రదం చేయాలని




సీఐటీయూ నాయకులు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని డివిఆర్ నగర్లోని సుందరయ్య భవన్లో శుక్రవారం జరిగిన సదస్సులో సిఐటియు జిల్లా కార్యదర్శి అగ్నిపర్తి కమల, మండల నాయకురాలు సోమోజు నాగమణి, మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, అధ్యక్షులు సుధారాణి,మున్సిపల్ నాయకురాలు ఎలకమ్మ. కౌలు రైతు సంఘం నాయకులు దంతాల వెంకటేశ్వర్లు, కోట రవి కుమార్ ,హాజరైన మున్సిపల్, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## దుమ్ము ధూళితో ప్రజల అవస్థలు





**మహానంది మే 09 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని గాజులపల్లె గ్రామ పరిధిలోని మెట్ట యందు దుమ్ము ధూళితో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. గాజులపల్లె- నంద్యాల జాతీయ రహదారిలోని మెట్టయందు గుంతల రోడ్డుకు మరమ్మత్తుల కోసం చిప్స్ తో కలిగిన డస్టును రోడ్డుమీద చదును చేశారు. దీంతో రాకపోకలు సాగించే వాహనాల వెంబడి లేచిన దుమ్ము ధూళి షాపుల్లో, ప్రజల మీద పడి అవస్థలు పడుతున్నామన్నారు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

### వీర జవాన్ మురళీనాయక్ కుటుంబానికి
# అండగా ఉంటాం


**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ**

**జవాన్ తల్లిదండ్రులకు పరామర్శ...భావోద్వేగానికి గురైన కంటతడిపెట్టి మంత్రి సవితమ్మ**

**సొంతంగా రూ.5 లక్షల అందజేత...వీర జవాన్ తల్లిదండ్రులను ఫోన్ లో పరామర్శించిన సీఎం చంద్రబాబు**

గోరంట్ల మే 09 సూర్య న్యూస్ :







ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో గోరంట్ల మండలం గడ్డం తాండ పంచాయతీ కల్లితాండ గ్రామానికి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ వీర మరణం పొందడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. విచారం వ్యక్తంచేశారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. గోరంట్ల మండల కేంద్రంలో మురళీ నాయక్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో గోరంట్ల మండలం కల్లి తాండ గ్రామానికి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందారు. విషయం తెలుసుకున్న వెంటనే కల్లితాండ గ్రామానికి రాష్ట్ర మంత్రి సవితమ్మ వెళ్లి మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరాములు నాయక్, జ్యోతిభాయిని మంత్రి శుక్రవారం పరామర్శించారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరాములు నాయక్, జ్యోతిభాయిని చూసి మంత్రి సవితమ్మ భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. తేరుకున్నాక మురళీ నాయక్ తల్లిదండ్రులను ఓదార్చారు. ప్రభుత్వంతో పాటు దేశమంతా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ..... తమ ఏకైక బిడ్డ యుద్ధంలో వీర మరణం చెందడంతో మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరాములు నాయక్, జ్యోతిభాయి కడుపు కోత వర్ణాతీతమన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మురళీ నాయక్ ను సూర్య చంద్రులు ఉన్నంత వరకూ గుర్తించుకుంటామన్నారు. మురళీ ప్రాణ త్యాగం వృథా కానివ్వబోమని, శత్రువును చిత్తుగా ఓడించి తీరుతామని తెలిపారు. పాకిస్తాన్ జరుగుతున్న ధర్మయుద్ధంలో కేంద్ర ప్రభుత్వానికి, సైనికులకు రాజకీయాలకతీతంగా అండగా ఉండాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ధర్మం కోసం జరుగుతున్న పోరాటంలో మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. వీర జవాన్ తల్లిదండ్రులు విషాదంలో ఉన్నా తమ బిడ్డ దేశం కోసం ప్రాణాలు అర్పించడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. బాధిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తాను కూడా సొంతంగా రూ.5 లక్షలు చెక్కు ను అందజేసినట్లు మంత్రి సవిత తెలిపారు. మురళీ నాయక్ ధైర్య సాహసాలు భవిష్యత్తు తరాలకు తెలియాలనే లక్ష్యంతో గోరంట్ల లో ప్రధాన సర్కిల్ లో ఆయన విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. **ఫోన్లో సీఎం చంద్రబాబు పరామర్శ..** మురళీ నాయక్ తల్లిదండ్రులను సీఎం చంద్రబాబునాయుడు ఫోన్ లో పరామర్శించినట్లు మంత్రి సవిత తెలిపారు. మురళీ ధైర్య సాహసాలను చూసి దేశం గర్విస్తోందని, అన్ని విధాలా అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చినట్లు వెల్లడించారు. మురళీ నాయక్ మృతదేహం శనివారం బెంగుళూరు నుంచి స్వగ్రామానికి వస్తుందని, ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తామని మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు మురళీనాయక్ చిత్ర పటానికి మంత్రి సవిత నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు వీర జవాన్ మురళి నాయక్ బంధుమిత్రులు గ్రామ ప్రజలు విషాదంతో మురళి నాయక్ అమర్ హై అంటూ నినదించారు.

### ఎమ్మెల్యే సుజనా చౌదరి క్షేమాన్ని కాంక్షిస్తూ
## ప్రత్యేక ప్రార్ధనలు

**విజయవాడ మే 10 సూర్య న్యూస్ :** ఇటీవల ప్రమాదవశాత్తు కుడి భుజానికి గాయమై చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి క్షేమాన్ని కాంక్షిస్తూ ఆయన త్వరగా




కోలుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని పశ్చిమలోని ము స్లిం, మైనారిటీ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తు న్నారు. సుజనా చౌదరి లండన్ పర్యటనలో ప్రమాదవశాత్తు గాయపడి హైదరాబాద్ లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే అప్పటినుంచి నియోజకవర్గంలోని కూటమినేతలు, ముస్లిం, మైనారిటీ సోదరులు సుజనా అభిమానులు తమకు తోచిన రీతిలో దైవ కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. సుజనా చౌదరి ఎమ్మెల్యే గా గెలుపొందిన నాటి నుంచి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, పశ్చిమ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ అనతి కాలంలోనే ముస్లిం, మైనారిటీల అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందారు. తమ ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని ప్రజలు తమ ఇష్ట దైవాన్ని ప్రార్థిస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు. సుజనా చౌదరి క్షేమాన్ని కాంక్షిస్తూ మైనార్టీ నాయకులు 54 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ సలీం, స్టేట్ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పంజా సెంటర్ లోని షాహీ మసీద్ మరియు వించిపేటలోని మదర్సా లో శుక్రవారం ప్రార్థనలు నిర్వహించారు. మౌలానా ఖదీర్, మౌలానా ఫిరోజ్ ఖాన్ లు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మైనార్టీ నేతలు అక్బర్ బాషా, సయ్యద్ హుస్సేన్, కిర్మాని, అజమ్ పాషా, సయ్యద్ హుస్సేన్ భాష ముస్లిం సోదరులు పాల్గొన్నారు. 50 వ డివిజన్ బీజేపీ నాయకులు సయ్యద్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో పంజా సెంటర్ లోని హజరత్ సయ్యద్ షా మస్తాన్ వలి లోటే సోటే వాలే బాబా దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ కూటమినేతలతో కలిసి ప్రార్థనలలో పాల్గొన్నారు. మౌలానా ఫిరోజ్ ఖాన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసమే పరితపించే సుజనా చౌదరి కు అల్లా ఆశీస్సులు ఉండాలని వారు ఆకాంక్షించారు. తెలుగు యువత నాయకులు దాడి మురళీకృష్ణ, షేక్ తాజుద్దీన్, షేక్ కరిముల్లా,గడ్డిపాటి కిరణ్, వీర్ల వాసు, పెంటపల్లి బాజీ, గఫార్,నూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన ఇండస్ట్రియల్ పారిశ్రామిక భవనం ప్లాటిట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్
## పునాదిరాయి శంకుస్థాపన కార్యక్రమం

**ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**జగంపేట మే09సూర్య న్యూస్:** స్థానిక గోకవరం రోడ్డులోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కాలేజీ ఎదురుగా ఆంధ్రప్రదేశ్ పారిశ్రా మిక మౌలిక వసతుల కల్పన సంస్థ సంస్థ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు నూతన



ఇండస్ట్రియల్ పారిశ్రామిక భవనం ( ప్లాటిడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్) శంకుస్థాపన కార్యక్రమం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సభాధ్యక్షుడిగా ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు హాజరవుతారని అన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపడానికి 175 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, యుటిఎఫ్ నాయకులు తోలేటి సూర్యనారాయణ, గల్లా శ్రీను, మాతం శెట్టి సాయిబాబా, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

### మురళి నాయక్ త్యాగం దేశం..
## ఎప్పటికీ మర్చిపోదు

**: ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**

**రాయలసీమ కోఆర్డినేటర్ మే 09 సూర్య న్యూస్** జమ్మూ కాశ్మీర్ సరిహద్దుల్లో పాకిస్తాన్ సైన్యంతో తలపడుతూ వీరమరణం పొందిన మన రాయలసీమ వాసి తెలుగు జవాన్ మురళి నాయక్ త్యాగం దేశం ఎప్పటికీ మర్చిపోదని వైకాపా ఎమ్మెల్యే విరుపాక్షి పేర్కొన్నారు. శుక్రవారం




ఎమ్మెల్యే మాట్లాడుతూ మరణించిన వీర జవాన్ మురళి నాయక్ కు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే ఆ భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కలిగించాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. భారతదేశ భద్రత కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచిత పోరాటం చేస్తూ యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎన్సిసి క్యాడేట్ పెహల్గావ్ ఆర్మీ అడ్వెంచర్ కోర్సులో ఉత్తీర్ణత








**రాయదుర్గం మే 09 సూర్య న్యూస్** స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్సిసి క్యాడేట్ హెచ్ సింహాద్రి జమ్మూ కాశ్మీర్ పెహల్గావ్ నందు జవహర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మౌంటేనీరింగ్ అండ్ వింటర్ స్పోర్ట్స్ "జె ఐ ఎం %డ% డబ్ల్యూ స్ "పహల్గామ్ లో నిర్వహించబడిన 97వ అడ్వెంచర్ కోర్సును విజయవంతంగా పూర్తి చేశాడు. ఈ కోర్సు 2025 ఏప్రిల్ 14 నుండి మే 6 వరకు సాగింది. సింహాద్రి ఈ కోర్సులో రాప్లింగ్, రాక్ క్లైంబింగ్, జూమరింగ్, నది క్రాసింగ్ వంటి శారీరక మరియు మానసికంగా, సవాళ్లతో కూడిన శిక్షణ కార్యక్రమాల్లో స్ఫూర్తిదాయకంగా పాల్గొన్నారు. మారుమూల గ్రామమైన మురిడి కి చెందిన సింహాద్రి ప్రస్తుతం కే టి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఎన్ సి సి క్యాడెట్గా సేవలందిస్తున్నారు. మరియు భవిష్యత్తులో దేశ రక్షణలో పాలుపంచుకోవాలన్న ధ్యేయంతో ముందుకు సాగుతున్నా రనీ ఎన్సిసి ఏఎన్ఓ కిరణ్ జెక్కల తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రఘురామమూర్తి మాట్లాడుతూ, పహల్గంలో ఉగ్రవాద దాడి జరుగుతున్న సమయంలో కూడా సింహాద్రి ఆ ప్రదేశంలోనే ఉండి, ఈ సాహస యాత్రను పూర్తి చేయడం కళాశాలకు గర్వకారణం అని, ఎన్సిసి విద్యార్థులు కళాశాలకు ఒక గొప్ప పేరును గుర్తింపును తీసుకొస్తున్నారని కొనియాడారు . క్యాడెట్ సింహాద్రి మాట్లాడుతూ, "ఈ కోర్సు నా జీవితానికే ఒక మార్గదర్శక మనీ,శారీరక శక్తితో పాటు మానసిక ధైర్యాన్ని పెంచే అనుభవమని తాను రాప్లింగ్, ట్రెక్కింగ్, జూమరింగ్ వంటి సాహస కార్యకలాపాలలో పాల్గొన్నానని, అక్కడ జట్టు పని , క్రమశిక్షణ, సర్దుబాటు అనే విలువలు నేర్చుకున్నానని. నా భవిష్యత్తు లక్ష్యం %-% దేశానికి పోలీస్ లేదా సైనిక అధికారిగా సేవ చేయడం అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు డి నారాయణ, గోవర్ధన్ ,పాండు , ప్రశాంత్ లు హెచ్ సింహాద్రిని మరియు ఎన్సిసి ఏఎన్ఓ కిరణ్ జక్కలను అభినందించారు

సూర్య

శనివారం 10 మే, 2025

### దేవాలయాల పునః నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన

# ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ బ్యూరో మే 09 సూర్య న్యూస్ :** జిల్లాలో చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామము నందు శుక్రవారం కూటమి నేతలతో కలిసి నీలగిరి అంకమ్మ తల్లి, గంగమ్మ




తల్లి, పాతపాటి అంకమ్మ తల్లి, కాటమరాజు దేవాలయాల పునః నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ,మాట్లాడుతూ దేవాలయాలకు ఎన్నో ఏళ్ళ పురాతన చరిత్ర కలదని 200 ఏళ్ళ నాడు ఈ దేవాలయాలు నిర్మాణం చేయడం జరిగినదని గ్రామములో ఎటువంటి కార్యక్రమము తలపెట్టిన ముందుగా గ్రామదేవతలు అయిన శ్రీ నీలగిరి అంకమ్మ తల్లి, గంగమ్మ తల్లి, పాతపాటి అంకమ్మ తల్లికి మొక్కులు తీర్చుకుంటారని, ప్రతి ఏటా అమ్మవారికి గ్రామస్థులు శ్రావణ మాసంలో తిరునాళ్ళు అంగరంగవైభవంగా నిర్వహిస్తారని వారు కోరిన కోరికలు నెరవేరిన వారు మొక్కులు తీర్చుకుంటారని గ్రామ దేవతలు నిత్యం గ్రామాన్ని కాపాడుతూ గ్రామములో ఎటువంటి అరిష్టాలు లేకున్నా గ్రామాన్ని కావిలి కాస్తారని అటువంటి గొప్ప చరిత్ర కలిగిన శ్రీ నీలగిరి అంకమ్మ తల్లి, గంగమ్మ తల్లి, పాతపాటి అంకమ్మ తల్లి, కాటమరాజు దేవాలయాల పునః నిర్మాణ పనుల శంకుస్థాపన చేయటం చాలా సంతోషం అని తెలియజేసారు.

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిసిన

# గుంతకల్ ఎమ్మెల్యే

**పామిడి మే 09సూర్య న్యూస్** జిల్లా లోని ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం ఛాయాపురం వద్ద రైతులకు ఉపయోగపడే హంద్రీనీవా కాలువ పరిశీలన




విచ్చేసినటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు పామిడి తెదేపామండల ఇన్చార్జ్ ఈశ్వర్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గం లో కూడా మా నియోజకవర్గంలో పై దృష్టి పెట్టి అభివృద్ధి పనులకు సహకరించి నిధులు వచ్చేలా చూడాలని ముఖ్యమంత్రిని శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం కోరారు.

### పార్టీలకతీతంగా సర్పంచ్ శంకరయ్య గాట్ వద్ద

# నివాళులు అర్పించిన నేతలు

**రైల్వే కోడూరు మే 09 సూర్య న్యూస్:** మంగంపేట మాజీ సర్పంచ్ సిపిఐ సీనియర్ నాయకులు చౌడవరం శంకరయ్య మృతికి పార్టీలకతీతంగా పలు పార్టీల నేతలు





శంకరయ్య ఘాట్ స్థూపం వద్దకు చేరుకుని శంకరయ్య సమాధికి పూల మాల వేసి చిత్రపటానికి నివాళు లర్పించారు సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు గుజ్జల ఈశ్వరయ్య మాట్లాడుతూ చరిత్రలో గుర్తుం డిపోయేలాగా శంకరయ్య జీవితం అనేక మందికి ఆదర్శమన్నారు తన పోరాట పటిమతో పెత్తందారీ నిరంకుశ వ్యవస్థ పైన తిరుగుబాటు చేసి లేదా బడుగు బలహీన వర్గాల పక్షాన పోరాటాలు ఉద్యమాలు చేసి పేదలకు అండగా నిలిచిన గొప్ప వ్యక్తిత్వం సమర్థత కలిగి నాయకుడు మంగంపేట మాజీ సర్పంచ్ కామ్రేడ్ శంకరయ్య అన్నారు శంకరయ్య అకాల మరణం తో పార్టీకి తీవ్రమైన కొరత ఏర్పడిందన్నారు శంకరయ్య మృతి చెంది రెండు సంవత్సరాలు కావస్తున్న ఆయన జ్ఞాపకాలు ఆయన ఆశయాలు నిత్యం చిరస్మరణీయమన్నారు కామ్రేడ్ శంకరయ్య బాటలోనే శంకరయ్య అందించిన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు కొంత సమయాన్ని సమాజ సేవకు కేటాయించి అంకితభావంతో పనిచేయాలని సిపిఐ కమ్యూనిస్టు నేతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంగంపేట ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి రెడ్డి హరినాథ్ రెడ్డి కవులూరు నారాయణరెడ్డి గల్లా నారాయణ ఓబులవారిపల్లి మాజీ మండల ఉపాధ్యక్షులు గూని పాటి చెన్నరాయుడు, రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి అనుమలగుండం చంద్రమోహన్, మంగంపేట సీనియర్ నాయకులు కల్లా చలపతి, గోనిపాటి వేణు, గోపాల్, రాజా బాబు, డి ఆర్ యు సి సి మెంబర్ భరత్ కుమార్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గజ్జల ఈశ్వరయ్య నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి, చిన్నయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు దాసరి గంగాధర్ సిపిఐ సీనియర్ నాయకులు రాధాకృష్ణ,శంకరయ్య కుమారులు విజయ్ కుమార్, కిరణ్ కుమార్, నాగేంద్రబాబు, అల్లుడు ఉపాధ్యాయులు సిద్దవరం వెంకటేష్, చింత నాగమ్మ, మోడీ శివయ్య, నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు కుమార్తెలు పాల్గొన్నారు.

## నూతన భవన నిర్మాణానికి దాతలు సహాయకరించాలి

**స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు మొమ్మెల రాజు**

**పులివెందుల మే 09సూర్య న్యూస్:** ప్రాంతం లో విశిష్ట సేవలు అందిస్తూ నియోజకవర్గం స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన నూతన భవన నిర్మాణానికి



సహకరించాలని సంస్థ అధ్యక్షులు మొమ్మెల.రాజు దాతలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతవరకు దాతలు అందజేసిన విరాళాలతో భవన నిర్మాణం పిల్లర్ ల వరకు నిర్మించడం తో పాటు విద్యుత్ సరఫరాకు ట్రాన్స్ ఫార్మర్, విద్యుత్ లైన్, నీటి కోసం బోరు బావి మరియు అందులో మోటార్ బిగించడం జరిగింది. తదుపరి నిర్మాణం కోసం దాతలు ముందుకు వచ్చి భవన నిర్మాణం లో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. కుటుంబ సభ్యులు, సన్నిహితులు, బంధువులు జరుపుకునే వివాహాలు, పుట్టినరోజు లాంటి శుభ కార్యాలు గాని వర్ధంతి జ్ఞాపకార్థాలు గాని, పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక లాంటి సమావేశాలు , సంఘాలు, అసోసియేషన్ లు, యూనియన్ లు ఏ కార్యక్రమాలు అయినా వాటి సందర్భంగా కూడా విరాళాలు అందజేసి భవన నిర్మాణం లో భాగస్వాములు అవ్వొచు అని అలాగే ఎవరైతే 20 వేల రూపాయలు లేదా ఆ పై విరాళాలు అందజేసే వారి పేర్లు శాశ్వత శిలాఫలకం పై లిఖించబడును అలాగే పన్ను రాయితీ వెసులుబాటు కూడా అందని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా దాతలు స్పందించి విశిష్ట మరియు విస్తృత సేవలు అందించేందుకు భవన నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరు సహృదయం తో స్పందించాలని, వివరాలకు 9966509364 ,దాతలు సంప్రదించాలని ఆయన కోరారు.

### ప్రొఫెసర్ ఎన్. టి. కె నాయక్ ను

# తక్షణమే విధుల నుండి తొలగించాలి

**కర్నూలు మే 09సూర్య న్యూస్:** రాయలసీమ విద్యాలయంలో పనిచేస్తున్నటువంటి ప్రొఫెసర్ రెక్టారు ఎన్. టి. కె నాయక్ ను తక్షణమే విధుల నుండి తొలగించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి-కుల- ప్రజా-మహిళా సంఘాల ఐక్య వేదిక నాయకులు శేషఫణి, పట్నం రాజేశ్వరి, నక్కలమిట్ట శ్రీనివాసులు, ఖధీరుల్లా, సీమకృష్ణ, వెంపేంట రాంబాబు, భరత్ కుమార్ ఆచారి,నంది విజయలక్ష్మీ , పెరుగు శివకృష్ణ, కరుణాకర్, నాగభూషణం లు డిమాండ్ చేస్తూ వైస్ ఛాన్సలర్ డాక్టరు వెంకట బసవరావు మరియు రిజిస్ట్రార్ విజయకుమార్ నాయుడు లకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ విశ్వవిద్యాలయం విద్యాలయ కేంద్రంగా కాకుండా అక్రమార్కులకు అవినీతిపరులకు అసాంఘిక కార్యకలా పాలకు కేంద్రంగా మారడం బాధాకరం అని వారు తెలిపారు. రాయలసీమ ప్రాంతానికి తలమానికంగా నిలిచిన రాయలసీమ విశ్వవిద్యాలయం అభివృద్ధికి నోచుకోక పోవడం శోచనీయమని వారు అన్నారు. రాయలసీమ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ గా, ఇంఛార్జి వైస్ ఛాన్సలర్ గా పనిచేసి ప్రస్తుతం రెక్టారుగా పనిచేస్తున్న ఎన్. టి. కె నాయక్ అవినీతి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా, రోస్టర్ అమలు చేయకుండా ఇష్టం వచ్చినట్లు ఉద్యోగాల భర్తీ చేసుకుని తనకంటూ ఒక కోటరీ ఏర్పాటు చేసుకుని నియంతలా యూనివర్సిటీలో చలామణీ అవుతున్నాడని వారు తెలిపారు.



ప్రశ్నించిన వారిపై దాడులు చేయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తు తనకు తిరుగు లేకుండా చేసుకున్నాడని వారు అన్నారు. ప్రొఫెసర్ ఎన్. టి. కె నాయక్ పై %జ.దీ.జ×ణ% వారు మరియు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ వారు విచారణ జరిపి అవినీతికి పాల్పడినది వాస్తవమని ఉన్నత విద్యా మండలి వారికి నివేదిక అందజేస్తూ చర్యలకు సిఫారసు చేశారు. ఉన్నత విద్యా మండలి వారు ఎన్. టి. కె నాయక్ అవినీతిపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్. టి. కె నాయక్ పై క్రిమినల్ చర్యలు చేపట్టాలని అడిషనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ పోలీసు వారికి ఎండార్స్మెంట్ పంపించడం జరిగింది అని వారు తెలిపారు. అయితే గత ప్రభుత్వ అండతో నాయక్ అన్నీ తొక్కి పెట్టించు కున్నాడు కానీ యూనివర్సిటీ పాలకమండలి నాయక్ కు రెండు ఇంక్రిమెంట్స్ కట్ చేసి అడ్మినిస్ట్రేషన్ పరంగా,ఆర్థికపరంగా ఏలాంటి అధికారి పదవులు లేకుండా ప్రొఫెసర్ గా (రెక్టారు) మాత్రమే అవకాశం ఇచ్చి శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లు తీర్మానం చేశారని వారు అన్నారు. నాయక్ అవినీతి అంతా ఇంతా కాదు కొన్ని కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారని, యూనివర్సిటీ భూములు సుమారు 150 ఎకరాలు కూడా గత ప్రభుత్వ రాజకీయ నాయకులకు అప్పనంగా కట్టబెట్టారని వారు తెలిపారు. నాయక్ చేసిన అవినీతి అక్రమాల పై చర్యలు చేపట్టాలని లేని పక్షంలో యూనివర్సిటీ ముందు ప్రజా కుల సంఘాలు పోరాటం చేయాల్సి వస్తుందని వారు తెలుపుతూ రాయలసీమ విశ్వవిద్యాలయం ఉద్యోగులతో కలిసి ఉపకులపతి కి, రిజిస్ట్రార్ కి వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది.

### ముఖ్యమంత్రి సహాయ నిధి

# చెక్కులు పంపిణీ

**జగ్గంపేట మే 09 సూర్య న్యూస్:** పట్టణంలోని నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు




జ్యోతుల నవీన్ చేతుల మీదుగా 17మందికి 19,53,646 సిఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యానికి ఆర్థికస్తోమత లేని బాధితులు సాయం కోసం అర్థించగా, స్థానిక ఎమ్మెల్యే,టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ సిఫార్సుతో వీరందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి సాయం మంజూరైంది. నవీన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పది నెలల కాలంలోనే నియోజకవర్గం అనేకమందికి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు మంజూరు అయ్యాయని అన్నారు. ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలమని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సాయం ఆశాజ్యోతి కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భారత్ కుమార్, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, రేఖ బుల్లి రాజు, అల్లు విజయకుమార్, పోట్రూ కృష్ణ, శిలామంతుల వీరబాబు, జ్యోతుల సత్యమూర్తి, చిట్యాల బాబ్జి, కందుల జమ్మి, తంగెళ్ల అప్పారావు, వల్లెపు అన్నవరం, అప్పన వీరబాబు, పోట్రూ రాముడు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమమే టిడిపి ధ్యేయం

**కష్టకాలంలో కార్యకర్తల కుటుంబాలకు సభ్యత్వ ప్రమాద భీమా**

**శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి**

**పల్నాడు/ వెల్దుర్తి మే 09 సూర్య న్యూస్ :** కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తుందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. దుర్గి మండలం, ఓబులేసునిపల్లె గ్రామ మాజీ సర్పంచ్, టిడిపి నాయకులు కొమ్ము కిషోర్ తండ్రి కొమ్ము అబ్రాహాము ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా పార్టీ సభ్యత్వం తీసుకున్న నేపథ్యంలో వారి



కుటుంబ సభ్యులకు శుక్రవారం ఎమ్మెల్యే జూలకంటి రూ. 5 లక్షల ప్రమాద భీమా చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో కార్యకర్తల కుటుంబాలకు సభ్యత్వ ప్రమాద భీమా ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. కార్యకర్తలకు అండగా నిలిచేందుకు అధినేత చంద్రబాబు నాయుడు వినూత్న సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### తండ్రికి తగ్గ తనయుడు...

# అభివృద్ధి బాటలో బండారు సంజీవ్

**అడవిని తలపించేది ఇప్పుడు క్రీడ ఆటలకు మురిపిస్తుంది**

**ర్యాలీ హై స్కూల్ గ్రౌండ్ అభివృద్ధి చేయించిన ఎమ్మెల్యే సత్యానందరావు తనయుడు బండారు సంజీవ్**

**ఆత్రేయపురం మే 09 సూర్య న్యూస్ :** తండ్రి అడుగుజాడలోని అభివృద్ధి బాట చేపడుతున్న బండారు సంజీవ్ నీ వెంటే ఉంటామంటూ ర్యాలీ గ్రామ యువత సంతోషం వ్యక్తపరిచారు. శుక్రవారం ర్యాలీ హైస్కూల్ గ్రౌండ్లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనయుడు సంజీవ్ పాల్గొని ప్రారంభించారు. స్కూల్ అభివృద్ధికి చేయూత అందించిన బండారు సంజీవ్ ని సాలువా కప్పి ఘనంగా సత్కరించి సంతోషం వ్యక్తపరిచారు. ర్యాలీ రామకృష్ణ ఉన్నత పాఠశాల హై స్కూల్ గ్రౌండ్ 8 సంవత్సరాల నుండి విష సర్పాలకు నిలయంగా అడవి ప్రాంతాన్ని తలపించేది. స్కూలు పాఠశాలలో పరిసరాలు కూడా బాగుంటే పకృతి ఒడిలో ఒదిగిపోతూ చల్లటిని గాలిని ఆస్వాదిస్తూ చదువుకోవాలన్న కోరిక విద్యార్థుల లో కలుగుతుంది. అదే పాఠశాల అడవిని తలపించే విధంగా ఉంటూ, విష సర్పాలు పెద్ద పెద్ద పొడపాములు, తాచు పాములు తిరుగుతూ ఉంటే, భయం గుప్పెట్లో ఉంచుకుని చదువును బిక్కుబిక్కుమంట కొనసాగిస్తూ ఆ స్కూలు నుండి ఎప్పుడు బయటపడతామా అని విద్యార్థులు భావిస్తూ ఉంటారు. అటువంటి పరిస్థితులు రాకూడదంటే గ్రామ నాయకత్వం కూడా సరైన బాటలో ఉండాలి, లేకుంటే ప్రభుత్వ స్కూళ్లను వదిలి ప్రైవేట్ స్కూలు బాట పడతారు. ఇలాంటి పరిస్థితి ర్యాలీ హైస్కూల్లో ఏర్పడింది అనడానికి సందేహం లేదు, 2004 న ప్రభుత్వం క్రీడ ఆటల పోటీలు నిర్వహించింది. అలాగే తిరిగి 2014లో క్రికెట్ టోర్నమెంట్ అదే హైస్కూల్లో చదువుకున్న విద్యార్థులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. అలాంటి హైస్కూలు ఆటల పోటీలు కనుమరుగయ్యాయి. ఇదే ర్యాలీ రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిల్ హెబ్రీన్ అనే విద్యార్థులను ఆటలు నేర్పించే మాస్టర్ ప్రోత్సాహంతో హై స్కూల్ క్రీడారంగాన్ని అభివృద్ధి చేసి, కోకో,కబాడీ, షార్ట్ ఫుడ్, లాంగ్ జంప్, రన్నర్ పోటీలు, అనేక రకాల ఆటలను ప్రోత్సహిస్తూ క్రీడలను విద్యార్థులకు నేర్పించి








రాష్ట్రస్థాయిలో ఆటల పోటీ పతాకాలను, ర్యాలీ హై స్కూల్ విద్యార్థులు సాధించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు, చదువు ఒకటే కాదు, విద్యార్థులు మానసికంగా ఆరోగ్యాన్ని కలిగి ఉండాలంటే, మానసిక మనోధైర్యం ఎంతో అవసరం అని, పలువురు పెద్దలు చెబుతున్నారు. ఎన్నాళ్ళనుండు స్కూలు గ్రౌండ్ అభివృద్ధి చేయండి అంటూ, ఎంతమంది నాయకులను గ్రామ పెద్దలను స్కూల్ విద్యార్థులు మొరపెట్టుకున్న, గ్రామ నాయకులు మాత్రం పట్టించుకున్న పాపాన లేదు, అయితే యువత తలుచుకుంటే ఏదైనా చేయొచ్చు అన్న విధంగా ర్యాలీ కూటమి నాయకులు యువత కలిసి అభివృద్ధి అంటే ముందడుగు వేసే కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, తనయుడు తండ్రికి తగ్గ కొడుకు బండారు సంజీవ్ దృష్టికి సమస్య తీసుకెళ్లడంతో విని వెంటనే విన్న బండారు సంజీవ్ ర్యాలీ గ్రామంలో జరుగుతున్న ఒక ఫంక్షన్ లో హాజరై ఆ వెంటనే హైస్కూల్ పరిస్థితులను పరిశీలించారు. అనంతరం స్కూల్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్కూల్ గ్రౌండ్ చూసి వెంటనే ఆరోజే రెండు జెసిబి మిషన్లను పంపించి అడుగుగా మారిన రుప్పలను తొలగించి అభివృద్ధి చేయించారు. శుక్రవారం క్రికెట్ టోర్నమెంట్ ఆటల పోటీల మేనేజ్మెంట్ ఆహ్వానంతో క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు. సందర్భంగా ఆయన





హై స్కూల్ పరిస్థితి యువత విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. యువతకు అన్ని విధాల తోడు ఉంటానని తండ్రి బండారు సత్యానందరావు అడుగుజాడలోనే కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధికి తోర్పడతారని పేర్కొన్నారు. అలాగే ర్యాలీ గ్రామంలో అనేక సమస్యలు నా దృష్టికి గ్రామ యువత నాయకులు తీసుకువచ్చారని, కచ్చితంగా ర్యాలీ అభివృద్ధి చేసేటట్లు బాధ్యత తీసుకుంటున్నానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే స్కూల్ పాఠశాలలు ఆటలకు ఉపయోగపడే గ్రౌండ్ బాగుంటేనే విద్యార్థులు ఆలోచనలు అన్ని రంగాలలో ముందుకు వెళుతూ అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని అయినా అన్నారు. కచ్చితంగా స్కూల్ అభివృద్ధి పనులకు సహకారం అందించేలా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దృష్టికి తీసుకువెళ్లి అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్, ర్యాలీ గ్రామ పార్టీ తెలుగుదేశం మెర్ల నాగయ్య,గ్రామ పెద్దలు మద్దూరి సుబ్బారావు,పెండం వెంకన్న,జనసేన పార్టీ నాగేశ్వరరావు, మద్దూరి రామకృష్ణ, పాలంగి రవిచంద్ర, గుడేళ్ల నాగేంద్ర, గూడపాటి శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సహజ యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుంది

**పార్వతీపురం మే 09 సూర్య న్యూస్ :** సహజ యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని సహజ యోగా ఏపి స్టేట్ కోఆర్డినేటర్ కె. రామకృష్ణ తెలిపారు. దీనిలో





భాగంగా గురువారం ఉదయం పార్వతీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా స్థలంలో సహజ యోగా పై ప్రచారం నిర్వహించారు. అలాగే సాయంత్రం పార్వతీపురం మండలం, పరుశురాంపురం గ్రామంలో సహజ యోగా మరియు ధ్యాన ముద్రలు పై అవగాహన కల్పించారు. అలాగే శుక్రవారం ఉదయం పార్వతీపురం పట్టణంలోని ఎస్. ఎన్. ఎమ్ నగర్ లోని సాయిబాబా గుడి యందు మరియు మున్సిపల్ పార్కులోని సహజ యోగా ద్వారా ఆత్మ సాక్షాత్కారం లభిస్తుందని తెలియజేసి వారితో జ్ఞాన ముద్రలు వేయించారు. ఈ సందర్భంగా సహజ యోగా ఏపి స్టేట్ కోఆర్డినేటర్ కె.రామకృష్ణ మాట్లాడుతూ.. శారీరక, మానసిక రుగ్మతల నుంచి విముక్తి పొందేందుకు సహజ యోగ చక్కనైన మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం సభ్యులు సుభాషిణి పార్వతీపురం ఇన్చార్జి స్వామి బాబు , సభ్యులు రత్నం, హారతి, ఈశ్వరి,రాఘవ సాంబశివుడు, అప్పలరాజు , తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో పంచాయతీ సెక్రటరీ సేవలు అభినందనీయం

**- మండల ఏపీయూడబ్ల్యూజే**

**హొళగుంద మే 09 సూర్య న్యూస్:** మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ హొళగుందలో గ్రామపంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్ సేవలు అభినందనీయమని



మండల ఏపీయూడబ్ల్యూజే గౌరవాధ్యక్షులు అమీర్ సాబ్ ప్రెసిడెంట్ సిహెచ్ నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్ జన్మదిన వేడుకలను వారు ఘనంగా నిర్వహించారు. ముందుగా పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్ కు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి,కేక్ కట్ చేసి, స్థానికంగా ఉన్న పంచాయతీ సిబ్బంది మరియు మండల జర్నలిస్టులకు తినిపించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో సెక్రటరీగా గత ఆరు సంవత్సరాలు యథేచ్ఛగా తమ విధులను నిర్వర్తిస్తూ అటు కుటుంబాన్ని పోషిస్తూ,ఇటు విధినిర్వహణలో ఎన్ని ఒత్తిడిలో ఉన్న అన్నిటిని అధిగమిస్తూ నాడు అందరి మన్ననలు పొందుతున్న సెక్రటరీ రాజశేఖర్ గౌడ్ 46వ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఎంతో సంతోషించదగ్గ విషయమని ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకుంటూ విధి నిర్వహణలో త్వరలోనే ప్రమోషన్లు పొంది తమ గ్రామంలోనే సేవలను కొనసాగించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ తనయుడు చలువాది పంపాపతి, వైకాపా కన్వీనర్ షఫీవుల, బంగిడి భాషా,మండల ఏపీయూడబ్ల్యూజే నాయకులు నాగప్ప , విరుపాక్షి,రవికాంత్, మహబూబ్ బాషా ,ఈ. నాగరాజుగౌడ్, సంజీవ్, ముదస్సర్, మహేష్ గౌడ్, తాహెర్ భాష, అబూబకర్, అరుణ్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను... జయప్రదం చేయండి

**ఆదోని మే 09సూర్య న్యూస్:** సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక లోకానికి ఐఎఫ్టియు పిలుపునిస్తున్నది. ఈ సందర్భంగా సిపిఐ ఎమ్ ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా




కార్యదర్శి మల్లికార్జున ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి వెంకప్ప మాట్లాడుతూ బీజేపీ నాయకత్వంలోని 11 సంవత్సరాల ఎన్డీఏ ప్రభుత్వ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాల ఫలితంగా నిరుద్యోగం పెరుగుతుంది అన్నారు. కానీ ఉద్యోగాల గ్యారంటీ,నాణ్యత అమానుష స్థాయికి దిగజారింది.మరో పక్క కార్పొరేట్ కంపెనీల లాభాలు అనేక రెట్లు పెరిగాయి.దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగి పైనున్న 5 శాతం జనాభా వద్ద మొత్తం సంపదలో 70 శాతం ఉండగా,అట్టడుగున ఉన్న 50 శాతం ప్రజల వద్ద 3 శాతమే ఉన్నది.అసంఘటిత కార్మికుల వేతనాలు 2017-18తో పోల్చినపుడు 2023-24కు బాగా తగ్గాయి.ప్రపంచ ప్రజలంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతికిన కరోనా కాలంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మికవర్గం బ్రిటీష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక అనుకూల చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ను అమల్లోకి తెచ్చింది. నేడు దీని అమలుకై రాష్ట్రాలకు ఆదేశాలిచ్చింది. ఇవి అమల్లోకి వస్తే ఈ కోడ్స్ వలన నిర్దేశిత కాల ఉద్యోగాల (ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్) ప్రవేశంతో ఉద్యోగ భద్రత ఉండదు. కార్మికులను తొలగించే అధికారం యజమానులకు వస్తుంది.లక్షలాది కోట్ల రూపాయల ఈపీఎఫ్, ఈపీఎస్, ఈఎస్ఐ నిల్వలు స్టాక్ మార్కెట్లో మరియు మెడికల్ ఇన్సూరెన్స్లో కార్పోరేట్ల హస్తగతమవుతాయి. కార్మికులకు సామాజిక భద్రత నశిస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే కార్మికులను కార్పొరేట్లకు కట్టుబానిసలుగా మార్చే విధానమే లేబర్కోడ్స్. వీటి అమలును దేశవ్యాప్తంగా కార్మికవర్గం వ్యతిరేకిస్తోంది. పేదలను దాతల దయా దాక్షిణ్యాలకు వదిలేసే రాష్ట్ర ఎన్.డి.ఏ ప్రభుత్వ విధానాన్ని రాష్ట్ర సదస్సు ఖండిస్తోంది. రాష్ట్రంలోని ప్రభుత్వం కార్మికుల వేతనాలను పెంచటానికి, పని పరిస్థితులను మెరుగుపర్చటానికి సిద్ధంగా లేదు. రాష్ట్రంలో 2006-07 నుండి షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్లో ఉన్న 50 లక్షల మంది కార్మికులకు మూడు సార్లు జరగాల్సిన వేతన సవరణ జరగలేదు. కార్మిక చట్టాల అమలును పర్యవేక్షించే తనిఖీలు నిలిపేశారు. ఈ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక వైఖరిని సదస్సు తీవ్రంగా ఖండిస్తోంది. రాష్ట్రంలో కూడా లేబర్కోడ్స్ అమలుకు దూకుడుగా ప్రయత్నిస్తున్నారు. ఇది కార్మిక వ్యతిరేక చర్య. దీన్ని ప్రతిఘటిద్దాం. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, మాట్లాడే స్వేచ్ఛ, అసమ్మతి హక్కు, మత స్వేచ్ఛ తదితర ప్రాథమిక హక్కులపై మోడీ ప్రభుత్వం తీవ్రంగా దాడి చేస్తోంది.చివరకు కార్మికుల సమిష్టి కార్యాచరణ, భారతీయ న్యాయ సంహితను ఉపయోగించి కార్మికులను, నాయకులను జైళ్లకు పంపుతున్నారు. కార్మిక వర్గంపై జరుగుతున్న ఈ వినాశకర దాడులను రాష్ట్ర సదస్సు తీవ్రంగా ఖండిస్తోంది.రాష్ట్రంలో మే 20న రాష్ట్రంలోని లక్షలాది మంది సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, ఉద్యోగులు సమ్మెలో పాల్గొనాలని ఐఎఫ్టియు జయప్రదం చేయాలనీ కార్మికవర్గానికి విజ్ఞప్తి చేస్తున్నది. ఈ సమావేశంలో పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మణి, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు అఖండ,రైతు కూలి సంఘం నాయకులు సౌరప్ప, ఐఎఫ్టియు నాయకులు నారాయణ,కుమార్, తదితర ఐ ఎఫ్ టివి నాయకులు పాల్గొని సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మాట్లాడారు.

# ప్రకృతి వ్యవసాయంతోనే ఆర్థిక ప్రగతి

## దృక్పథం మారితేనే వ్యవసాయం ఉన్నతి-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

## దుక్కిదున్ని, విత్తనాలు జల్లిన ఎమ్మెల్యే జూలకంటి

**పల్నాడు /రెంటచింతల మే 09 సూర్య న్యూస్ :** రైతాంగం ప్రకృతి వ్యవసాయంతోనే ఆర్థిక ప్రగతిని సాధించవచ్చునని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం రెంటచింతల మండల కేంద్రం, గుంటూరు హైవే పక్కన ఓ వ్యవసాయ క్షేత్రంలో వివిధ వ్యవసాయ అనుబంధం అంశాలపై మండల వ్యవసాయశాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కమ్యూనిటీ మేనేజ్డ్ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, కొత్త రకం నువ్వుల పంటల సాగు, మట్టి నమూనాల సేకరణ, రైతులకు తైవాన్ స్ప్రేయర్ల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే జూలకంటి భూమిపూజ చేసి.., ప్రభుత్వం అందజేస్తున్న పచ్చిరొట్టెలో 30 రకాల చిరు ధాన్యాలను పొలంలో ఎమ్మెల్యే జూలకంటి స్వయంగా రైతుగా మారి జల్లారు. అనంతరం స్వల్పకాలిక పంటలపై రైతులకు అవగాహన కల్పించేలా నువ్వులను సైతం పొలంలో అధికారులతో కలిసి జల్లారు. అనంతరం మట్టి సేకరణ పనులు ప్రారంభించి.., రొటేవేటర్ ద్వారా దుక్కి దున్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తుల స్టాల్ ను పరిశీలించి.., రైతులతో ముచ్చటించారు. తన ఇంటికి కావాల్సిన చిరు ధాన్యాలను కొనుగోలు చేశారు. అలాగే అర్హులైన రైతులకు తైవాన్ స్ప్రేయర్లు అందజేశారు.

**దృక్పథం మారితేనే వ్యవసాయం ఉన్నతి : -** రైతు దృక్పథం మారితేనే వ్యవసాయం ఉన్నతంగా ఉంటుందని ఎమ్మెల్యే





జూలకంటి సూచించారు. పంట మార్పిడి విధానం ద్వారా వ్యవసాయం లాభసాటిగా మారుతోందని చెప్పారు. అధిక మోతాదులో ఫెర్టిసైడ్స్ వాడటం వలన పంట దిగుబడి తగ్గుతోందని, తద్వారా ఏటా రైతాంగం తీవ్ర నష్టాలను చవి చూడాల్సి వస్తోందని పేర్కొన్నారు. సెరికల్చర్, ఆక్వా, ఉద్యానవన, స్వల్పకాలిక పంటలపై రైతులు దృష్టిసారించాలని కోరారు. వ్యవసాయం భూమిలో ఒకే రకం పంట వేయకుండా మూడు నుంచి నాలుగు రకాల పంటలను విత్తుకుని అధిక లాభాలను పొందాలని వివరించారు.


**ప్రకృతి వ్యవసాయంతోనే ప్రగతి : -** ప్రకృతి వ్యవసాయంతోనే రైతాంగం ఆర్థిక ప్రగతిని సాధించవచ్చునని ఎమ్మెల్యే జూలకంటి పేర్కొన్నారు. సింథటిక్ పురుగు మందులు, రసాయనాలతో కూడిన ఎరువుల వాడకాన్ని రైతులు సాధ్యమైనంత వరకు తగ్గించి.., ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపాలని కోరారు. దుక్కుల సమయంలోనే మట్టి నమూనాలు సేకరించి, వ్యవసాయశాఖ నిపుణులు సూచనలు మేరకు సహజ సిద్ధమైన ఎరువులను భూమిలో జల్లుకోవాలని సూచించారు. జీవామృతం, కషాయాలు, గో - ఆధారిత వ్యవసాయం వంటి వాటిపై రైతులకు అవగాహన పరిచేలా అధికారులు ప్రత్యేక వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏ.డీ జగదీశ్వరరెడ్డి, తహశీల్దార్ కుమారి మేరి కనకం, ఏ.ఈ బ్రహ్మారెడ్డి, ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ వినోద, యూనిట్ ఇంచార్జ్ వెంకటరెడ్డి, రెంటచింతల మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

# టిడిపి గ్రీవెన్స్

**- ఆలూరు టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్**

**ఆలూరు (రూరల్) మే 09 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గం లో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టిడిపి ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ నడుస్తోందని



ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆలూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ అశోక్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ అధ్యక్షతన ఆయన గ్రీవెన్స్ను ఏర్పాటు చేశారు. ఆయన ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించారు. ఒక్కొక్కటిగా ప్రజల నుండి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేసిన అభివృద్ధి పనులను కార్యకర్తలకు వివరించారు. అలాగే నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలని గ్రీవెన్స్ నందు ప్రతి గ్రామం యొక్క సమస్యను తమ దృష్టికి తీసుకువస్తే వాటినే సత్వర పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల కన్వీనర్లు సీనియర్ నాయకులు కార్యకర్తలు, సర్పంచ్లు తెదేపా కార్యకర్తలు బివిజి అభిమానులు క్లస్టర్ ఇంచార్జీలు బూత్ కన్వీనర్లు యూనిట్ ఇంచార్జీలు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన

**జగ్గయ్యపేట మే10 సూర్య న్యూస్** పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామంలో సిడిపిఓ లక్ష్మీ భార్గవి ఆదేశాల మేరకు అంగన్వాడీ సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో 11 సంవత్సరాల నుంచి



18 సంవత్సరాలలోపు బాలికలకు బాల్య వివాహాలపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.చిన్న వయసులో వివాహం జరగటం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కిషోరి బాలికలకు ఆటపాటలు ,వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఆశాలు,ఎంఎస్కేలు అంగన్వాడీ టీచర్స్, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## ఏపీఎండిసి ఆరోగ్య కేంద్రం కాంట్రాక్టు వల్ల

# ఆశయం అమ్ముడు పోతుంది

**- సిపిఐ రాష్ట్ర నాయకులు గుజ్జల ఈశ్వరయ్య**

**రైల్వే కోడూరు మే 09 సూర్య న్యూస్:** మంగంపేట ఏపీఎండిసి ఆరోగ్య కేంద్రంను శుక్రవారం 12 గంటలకి సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య సందర్శించారు అనంతరం





ఉద్యోగస్తుల సమస్యలను కాంట్ర ాక్టర్ల పనితీరు విధానం ను అడిగి తెలుసుకున్నారు ఏపీఎండిసి ఆ రోగ్య కేంద్రం పరిశీలన అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య ఏపీఎండిసి ఆరోగ్య కేంద్రమును ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో స్థాపించిన ఉన్నతమైన ఆశయాలను తుంగలో తొక్కి కాంట్రాఓచేందుకు ఏపిఎండిసి యాజమాన్యం వ్యవహరిస్తున్నారని కార్మిక చట్టాలను ఉల్లంఘించి ఉద్యోగ కార్మికుల జీతభత్యాలు ఇవ్వడం జరుగుతుందన్నారు ప్రభుత్వాలు మారుతున్న ఆరోగ్య కేంద్రం పరిపాలన విధానంలో మాత్రం ఎటువంటి మార్పులు లేవన్నారు ఏ ప్రభుత్వం వచ్చినా ఆ ప్రభుత్వానికి సంబంధించిన కాంట్రాక్టర్లకు మాత్రమే ఏపీఎండిసి ఆరోగ్య కేంద్రం నిర్వహణ బాధ్యతలు అప్పజెప్పి కాంట్రాక్టర్లకు కాసులు కురిపిస్తున్నారే తప్ప పని చేస్తున్న కార్మికుల జీతభత్యాల విషయంలో పూర్తిగా కార్మిక హక్కులను చట్టాలను ఉల్లంఘించి ఆరోగ్య కేంద్రాన్ని నడిపిస్తున్నారని ఆరోగ్య కేంద్రాన్ని నడిపించడంలో పూర్తిగా ఏపీఎండిసి యాజమాన్యం ప్రవేట్ కాంట్రాక్టు వ్యవస్థ విఫలమైందన్నారు ఇప్పటికైనా ఉన్నత ఆశయాలతో స్థాపించినటువంటి ఏపీఎంటిసి ఆరోగ్య కేంద్రం ఏపీఎండిసి స్కూల్ని ఏపీఎండిసి స్వాధీన పరుచుకొని కాంట్రాక్ట్ వ్యవస్థ నుండి విముక్తి కలిగించి స్థాపించిన ఉన్నత ఆశయాలకు నీరు పోసి అభివృద్ధి చేయాలన్నారు ఏపీఎండిసి యాజమాన్యం కాంట్రాక్టర్లు స్పందించి సీనియార్టీని ప్రొఫెషన్ ని పరిగణలోనికి తీసుకొని జీతాలు పెంచాలన్నారు 16 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఏపీఎండిసి ఆరోగ్య ఉద్యోగ కార్మికులకు ఒక నియంతల వ్యవహరించి కాంట్రాక్టు వ్యవస్థ ఇప్పటికీ అదే జీతం ఇస్తున్నారని ఆరోగ్య కేంద్రం జీతభత్యాల విషయం లో ఇలా వ్యవహరించడం వెనుక మతల ఏంటని పలు అనుమానాలకు తావిస్తుందన్నారు కాంట్రాక్టు వ్యవస్థ ఏపీఎండిసి యాజమాన్యం అవలంబిస్తున్న విధానం పై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి, చిన్నయ్య మండల కార్యదర్శి నాగమ్మ, ఉద్యోగ కార్మిక సంఘాల నేతలు జయరామయ్య, గంగాధర్, శివయ్య హక్కుల పోరాట సంఘ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో పకడ్బందీగా భద్రతా చర్యలు







**శ్రీశైలం(దేవస్థానం) మే 09 సూర్య న్యూస్** దేవస్థానం పరిధిలో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు భద్రతా విభాగాన్ని ఆదేశించారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ అన్నిచోట్ల కూడా భద్రతా తనిఖీలు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. భద్రతా చర్యలలో పోలీస్ శాఖవారి పూర్తి సహాయ సహకారాలు పొందాలని భద్రతా విభాగపు పర్యవేక్షకులకు సూచించారు. ముఖ్యంగా దేవస్థానం టోల్ గేట్ వద్ద క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలన్నారు. అదేవిధంగా క్యూకాంప్లెక్సు, క్యూలైన్ల ప్రవేశద్వారం, ప్రధానాలయం, క్షేత్రపరిధిలోని జనసమ్మర్ధ ప్రదేశాలు, సాక్షిగణపతి, హాఠకేశ్వరం, పాలధార పంచదార, శిఖరేశ్వరం మొదలైనచోట్ల కూడా భద్రత కట్టుదిట్టంగా ఉండాలన్నారు. భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. కంట్రోల్ రూము సిబ్బందికూడా జాగరూకతతో అన్ని ప్రాంతాలను పరిశీలిస్తూ, ఆయా ప్రదేశాలలో విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బందికి తగు సూచనలు ఇస్తుండాలన్నారు. క్షేత్రపరిధిలోని ఆయా ప్రదేశాలన్నీ ప్రస్ఫుటంగా కనపడేవిధంగా సీసీ కెమెరాల నిఘాను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని కూడా కార్యనిర్వహణాధికారి ఆదేశించారు.కాగా భద్రతా చర్యలలో భాగంగా శుక్రవారం ఉదయం నుంచే దేవస్థానం టోల్ గేట్ వద్ద భద్రతా చర్యలు మరింత పకడ్బందీగా చేపట్టబడ్డాయి. శ్రీశైలక్షేత్రానికి వచ్చే ప్రతీ వాహనాన్ని కూడా భద్రతా సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతోంది.ఇటీవల దేవస్థాన భద్రతా సిబ్బందికి అయిదురోజులపాటు శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. భద్రతా విషయమై సిబ్బందికి మరింత అవగాహన కలిగించేందుకు శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయవలసినదిగా జిల్లా పోలీస్ శాఖ వారిని దేవస్థానం కోరడం జరిగింది.తదనుగుణంగా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అధిరాజ్ సింగ్ రాణా మరియు ఆత్మకూరు డీఎస్పీఆర్.రామాంజీనాయక్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖవారు ఈ శిక్షణా కార్యక్రమంలో సిబ్బందికి అవగాహనను కల్పించారు.దేవస్థానంలో విధులు నిర్వహించే మొత్తం భద్రతా సిబ్బందిని రెండు బృందాలుగా విభజించి ఈ శిక్షణను ఇవ్వడం జరిగింది. శిక్షణా కార్యక్రమములో క్యూలైన్ల నిర్వహణ, ఉత్సవాల సమయాలలో రోప్ పార్టీ విధులు, పెట్రోలింగ్ చేసే విధానం, వైద్యపరంగా అత్యవసర పరిస్థితులలో ( మెడికల్ ఎమర్జెన్సీ సమయాలలో చేయాల్సిన ప్రథమచికిత్స, సీసీ కెమెరాల సర్వేలెన్స్, అగ్నిమాపక పరికరాల వినియోగం, ఇన్సిడెంట్ రిపోర్టింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.

సూర్య



# బోయకొండలో రాహుకాల అభిషేకం

### అన్నదానానికి విశేష స్పందన

**చౌడేపల్లి మే 09 సూర్య న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం లో శుక్రవారం లోకసుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయ పద్దతిలో





నిర్వహించారు. ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేదపండితుల వేదమంత్రా లతో అమ్మవారికి ప్రత్యేకలంకరణ చేసి, విశిష్టాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భక్తులు,ఆలయ కార్య నిర్వాహణాధికారి, ఉపకమీషనర్ జే.ఏకాంబరం, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.అమ్మవారి ఆశిస్సులకోసం వచ్చే భక్తుళకు ప్రతి శుక్రవారం అన్నదానం చేయడం ఆనవాయితీ గా వస్తుంది.ప్రతి వారము అమ్మవారి చే కోర్కెలు తీర్చబడిన భక్తులు దేవస్థానం ఆద్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నారని, ఎవరైనా భక్తులు అన్నదానం చేయదలచిన వారు,విరాలాళ్ళు ఇవ్వదలచిన వాళ్ళు పరిపాలనా భవణం లోసంప్రదించవచ్చునని,ఇచ్చిన విరాలాళ్ళు కు తగిన రసీదును పొందాలని ఈ.ఓ ఏకాంబరం తెలియజేశారు.

# మురళి నాయక్ త్యాగం దేశం ఎప్పటికీ మర్చిపోదు

### ఎమ్మెల్యే విరుపాక్షి, వైకాపా జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ కృష్ణమోహన్



**ఆలూరు (రూరల్) మే 09 సూర్య న్యూస్:** జమ్మూ కాశ్మీర్ సరిహద్దుల్లో పాకిస్తాన్ సైన్యంతో తలపడుతూ





వీరభరణం పొందిన మన రాయలసీమ వాసి తెలుగు జవాన్ మురళి నాయక్ త్యాగం దేశం ఎప్పటికీ మర్చిపోదని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి వైకాపా జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ కృష్ణ మోహన్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మరణించిన వీర జవాన్ మురళి నాయక్ కు నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే ఆ భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కలిగించాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. భారతదేశ భద్రత కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచిత పోరాటం చేస్తూ యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తూ వారి కుటుంబాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

### మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను

# జయప్రదం చేయండి

### అంగన్వాడి యూనియన్

**చింతలపూడి మే 09 సూర్య న్యూస్** మే 20వ తేదీన భారతదేశ వ్యాప్తంగా కార్మిక ఉద్యోగ వర్గాలు నాలుగు లేబర్ కోడ్ లు అమలకు నిరసనగా, కనీస వేతనాలుకై,




రైతాంగానికి పండించిన పంటకు కనీస గిట్టుబాటు ధర కల్పించాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచి విస్తరింప చేయాలని జరుగుతున్న చారిత్రాత్మక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు చింతలపూడి మండల అధ్యక్షులు నత్త వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు ముద్రించిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై సమ్మె ఎందుకు చేయాలనే వివరాలతో ముద్రించిన బుక్లెట్ ను అంగన్వాడి కార్మికులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రాజెక్ట్ కార్యదర్శి టి. మాణిక్యం, ఏఐటియుసి జిల్లా నాయకురాలు జి. అంజమ్మ, బి.ఫణి వర్ధిని సరళ దేవి, ఎం. అరుణ, సీతామహాలక్ష్మి, పాప రత్నం, బి.చెన్నకేశ్వరి, మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

### వివాహ వేడుకలో పాల్గొన్న...

# రైల్వే కోడూర్ టిడిపి ఇన్చార్జ్ ముక్కా

**రైల్వే కోడూరు మే09 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామానికి చెందిన పులపత్తూరి రామసుబ్బారెడ్డి పులపత్తూరి సుదర్శన్ రెడ్డి సతీమణి





ప్రభావతి ఆహ్వానం మేరకు రాజ్ కన్వెన్షన్ నందు సతీష్ స్రవంతి వివాహ వేడుకకు రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీధర్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి వరలక్ష్మి దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయుకులు రామ సుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, ఓబులవారిపల్లి మాజీ మండల ఉపాధ్యక్షులు గునిపాటి చెన్నరాయుడు, బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గడ్డం చంగల్ రాజు, గల్లా సీనయ్య,హనుమల గుండం, చంద్రమోహన్, కల్లా చలపతి, గోనుపాటి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### దేశంలో రెండు ప్రధాన నగరాలను నిర్మించి, అభివృద్ధి చేసిన ఘనత...

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సొంతం :ఎంపీ కేశినేని శివనాథ్

**విజయవాడ మే 10 సూర్య న్యూస్** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్లో సైబర్ సీటిని నిర్మాణం చేసి అభివృద్ధి చేసినట్లుగానే నేడు ఆంధ్రప్రదేశ్లో అమరావతిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభివృద్ధి చేయనున్నారని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్పష్టం చేశారు. దేశంలో రెండు ప్రధాన నగరాలను అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికే దక్కుతుందిన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని, 3వ డివిజన్లో శుక్రవారం పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. స్థానికులతో వారు స్వయంగా మాట్లాడి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డివిజన్లోని పలు రోడ్ల నిర్మాణానికి కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన నిర్మాణ పనులను, నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాద్ మాట్లాడుతూ రాజధాని అమరావతి నగరానికి ముఖద్వారం అయిన విజయవాడ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తమతో చెప్పారని తెలిపారు. విజయవాడ నగరం అభివృద్ధి చేయడానికి ఎన్ని వేల కోట్లు అయినా మంజూరు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పారన్నారు. నగరంలో ఏవిధమైన నిర్మాణాలు చేయాలనే విషయాలను అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చించుకుని డీపీఆర్ సిద్ధం చేసుకుని వస్తే అందుకు అవసరమైన నిధులను తాను మంజూరు చేస్తానని సీఎం చెప్పారని తెలిపారు. అధికారులతో ప్రజాప్రతినిధులందరం సమావేశం అయ్యామని, అధికారులందరూ డీపీఆర్ సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారని వెల్లడించారు. త్వరలోనే డీపీఆర్ను



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళతామని చెప్పారు. అమరావతిలో ప్రస్తుతం 15 వేల మంది కార్మికులు పనులు చేస్తున్నారని, మరో రెండు నెలల వ్యవధిలో 30 వేల మంది కార్మికులు ఒకే సారి అమరావతిలో పనులు చేస్తారని చెప్పారు. 30 వేల మందితో అమరావతిలో పనులు చేయడం కూడా ఒక రికార్డు అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే అమరావతి నిర్మాణం పూర్తి అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. నదులు అనుసంధానం అని దేశంలో ఇప్పుడు మాట్లాడుకుంటున్నారని, అయితే 2014వ సంవత్సరంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గోదావరి నీటిని ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీపట్నం దగ్గర కృష్ణానదిలో కలిపి నదుల అనుసంధానాన్ని చేశారని ఎంపీ కేశినేని శివనాథ్ చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ మూడో డివిజన్ను 2014వ సంవత్సరం నుంచి ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రత్యేకంగా నిధులు కేటాయించి డివిజన్లో సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. 3వ డివిజన్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల వ్యవధిలోనే రూ.9 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేశామని, త్వరలోనే డివిజన్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మన నియోజకవర్గ పరిధిలోకి రాకపోయినా కలెక్టర్తో మాట్లాడి నిడమానూరు, ఎనికేపాడు, బల్లెం వారి వీధిల రహదారుల విస్తరణ, అభివృద్ధిపై చర్చించి అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కలెక్టర్, మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్లతో సమావేశమై రహదారుల నిర్మాణాన్ని చేస్తున్నామన్నారు. గుంటతిప్ప డ్రైయిన్ సమస్యను పరిష్కరించడానికి 2014వ సంవత్సరంలోనే పనులు చేపట్టామని, కొంత పనులు జరిగిన తర్వాత 2019 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ ఆ డ్రైయిన్ పనులను కొనసాగించలేదన్నారు. ఇప్పుడు మళ్ళీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబట్టి మళ్ళీ ఆ డ్రైయిన్ పనులను ప్రారంభిస్తామన్నారు. విజయవాడ అభివృద్ధికి ఈ డివిజన్ కేంద్ర బిందువు అవుతుందన్నారు. రానున్న కాలంలో ఈ డివిజన్లోని ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరిస్తామని, ఇక ఈ డివిజన్లో సమస్యలు లేవు అని డివిజన్ వాసులు చెప్పేలా చేస్తామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.ఈ కార్యక్రమంలో బొప్పన భవకుమార్, తుమాటి ప్రేమ్నాథ్, గద్దె క్రాంతికుమార్, కార్పోరేటర్లు ముమ్మనేని ప్రసాద్, దేవినేని అపర్ణ, జాస్తి సాంబశివరావు, తాడి బాబూరావు, గద్దె రమేష్, తాడి సుబ్బారావు, నారాయణరావు, సీతారామయ్య, రాజనాల సురేష్, కృష్ణప్రసాద్, యలమంచిలి యలమందరావు, గుళ్ళపల్లి నారాయణరావు, గుత్తికొండ కృష్ణమోహన్, బండి కోమలి, కార్పోరేషన్ ఈఈ సామ్రాజ్యం, ఏఈ.దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు సకల సౌకర్యాలు కృషి చేస్తా

### ఇంద్రకీలాద్రి ఈవోగా బాధ్యతల స్వీకరించిన వి కె శీనానాయక్





**విజయవాడ మే 10 సూర్య న్యూస్** శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం నూతన కార్యనిర్వహణాధికారిగా వి. కె. శీనానాయక్ శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు.కుటుంబంతో సహా మొదట శ్రీ అమ్మవారి దర్శనం చేసుకుని వేద మండపం లో వేద పండిత ఆశీర్వచనం స్వీకరించిన అనంతరం దేవస్థాన కార్యాలయంలో కార్య నిర్వహణాధికారిగా బాధ్యతలు స్వీకరించారు.తదుపరి దేవస్థానంలోని వివిధ విభాగాల సిబ్బంది, ఇంజినీరింగ్ సిబ్బందితో సమావేశమై భక్తులకు కల్పించవలసిన సౌకర్యాలు గురించి వివరాలు తెలుసుకున్నారు అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆ జగన్మాత దర్శనం చేసుకునేలాగా దేవస్థాన సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని ఆయన తెలియజేశారు.

### నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ కు ఎంపికైన

# ఎస్.కే.పి ప్రభుత్వడిగ్రీ కళాశాల విద్యార్థి



**గుంతకల్లు మే 09 సూర్య న్యూస్ :** స్థానిక ఎస్.కే.పి ప్రభుత్వడిగ్రీ కళాశాలలో,ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి పి. గాది లింగ కర్ణాటక రాష్ట్రంలోనీ రాణి చెన్నమ్మ యూనివర్సిటీ యందు 19%-05-%2025 నుండి 25%-5-%2025 వరకు జరిగే నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ కు ఎంపిక కావడం పట్ల,కళాశాల ప్రిన్సిపల్ మరియు బోధన బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య విద్యార్థికి అభినందనలు తెలిపారు. అదేవిధంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అయిన రవిశంకర్ శర్మ మరియు కళాశాల ఎన్.ఎస్.ఎస్ .ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ .నారాయణ విద్యార్థికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల బోధన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థి విద్యార్థినులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# గుర్తుతెలియని వాహనం డీ కొని వ్యక్తిమృతి



**చౌడేపల్లి మే09 సూర్య న్యూస్ :** గుర్తు తెలియని వాహనం ఢీ కొని యానాది రెడ్డెప్ప మృతి.పుంగనూరు నుండి తిరుపతి కి వెళ్తున్న వాహనం కు చిన్న యల్లకుంట వద్ద రోడ్డుప్రమాదం.చౌడేపల్లి కి వెళ్ళడానికి రోడ్డు ప్రక్కన నిల్చున్న రెడ్డెప్ప( 35)మృతునివాహనం ఢీ కొని దాదాపు అర కిలోమీటర్ దూరం ఈ డ్చుకుంటూ వెళ్లిన వాహనం.అనంతరం రెడ్డెప్ప మృత దేహాన్ని రోడ్డు ప్రక్క న పడేసిన సూచనలు.మృతుని కి భార్య రాజేశ్వరి, నలుగురు ఆడ పిల్లలు, ఒక మగ సంతానం ఉన్నారు,కుటుంబ పెద్ద చనిపోవడం తో దిక్కుతోచని పరిస్థితులలో పిల్లలు, ఏమిజరిగినదో తెలియక మా నాన్న ఎఃదుకు మా ఇక్కడ పడుకున్నాడని పిల్లవాడు అడుగుతుంటే ఏమిచెప్పాలో తెలియని తల్లి,ఆర్థనాదాలు హృదయాన్ని కలచివేశాయి. పోలీసులు కేసునమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఉచిత అన్నదానమునకు ఇరవై ఐదు వేలు వితరణ

**చౌడేపల్లి మే0 9 సూర్య న్యూస్ :** మండలం లోని దిగువపల్లి గ్రామములో ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ




దేవస్థానమునకు శుక్రవారం వెంకట చలపతి, పుష్పలత, థాణె వారు ఉచిత అన్నదానమునకు ఇరవై ఐదువేల రూపాయలు, గోషాలకు పదివేల రూపాయలు లు విరాళముగా ఇచ్చియున్నారు.వీరికి దేవస్థాన ఉప కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి ఏకాంబరం వీరికి శ్రీ అమ్మవారి దర్శన భాగ్యము కలుగజేసి తీర్థ ప్రసాదములు అందజేసి సత్కరించినారు. ఈ కార్యక్రమములో దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

### మాజీ మంత్రి,వెలంపల్లి ని కలిసిన

# వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ బాజీ షహీద్ బాబా, మైనారిటీ సెల్ సహాయ కార్యదర్శి షేక్ నజీర్

**విజయవాడ మే 10 సూర్య న్యూస్** స్థానిక బ్రాహ్మణ వీధిలోని, విజయవాడ పశ్చిమ వైసిపి కార్యాలయం నందు శుక్రవారం నాడు ఇటీవల నూతనంగా నియమితులైన వైయస్ అర్ కాంగ్రెస్ పార్టీ వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ బాజీ షహీద్ అలియాస్ బాజీ బాబా, వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ సహాయ కార్యదర్శి షేక్ నజీర్ లు మాజి మంత్రి, పశ్చిమ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావుని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు వారిని శాలువాతో సన్మానించారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో ముస్లిం మైనారిటీల అభివృద్ధి కోసం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయవలసిందిగా మరియు నేడు కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు ప్రజలతో కలిసి పోరాడాలని, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో షేక్ సెంషు, ఏనుగుల సునీల్, షేక్ గాలిబ్, షేక్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.






EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఆపరేషన్ సింధూర్ విజయం పట్ల
# భారత ఆర్మీపై అభినందనలు

**నంద్యాల మే09 సూర్య న్యూస్:** పాకిస్తాన్ లోని ఉగ్రవాదుల స్థావరాలపై ఇండియన్ ఆర్మీ చేసిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావటం పట్ల ఇండియన్ ఆర్మీని 19 వార్డు



ఇంచార్జ్ షేక్ కమల్ భాష అభినందిస్తున్నట్లు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు వారు మాట్లాడుతూ. ఉగ్రవాద దాడి జరిపి భారత పర్యాటకుల ప్రాణాలను తీసిన ఉగ్రవాదానికి ముచ్చమటలు పట్టించేలా అలాగే ఉగ్రవాదులకు స్థావరాలను కల్పించిన పాకిస్తాన్ కు సైతం ముచ్చమటలు పట్టించిన ఇండియన్ ఆర్మీ తీసుకున్న నిర్ణయం దేశం గర్వించదగ్గదని ఆయన ఇండియన్ ఆర్మీని అభినందిస్తూ భారత ఆర్మీ పవర్ ఏంటో ఉగ్రవాదులకు, పాకిస్తాన్ కు తెలిసిందని, భారత్ పై ఇతర శత్రు దేశాలు, ఉగ్రవాద దాడి చేస్తే ఎలా ఉంటుందో శత్రు దేశాలకు అర్థమైందని షేక్ కమల్ భాష అన్నారు. ఉగ్రవాదులు అనవసరంగా కాశ్మీర్లోని పర్యాటకులపై దాడులు చేయటం హేయమైన చర్య అని, ఇలాంటి దాడులకు ప్రతీకారంగా ఆర్మీ అధికారులు ఉగ్రవాదులకు దీటుగా సమాధానం చెప్పిన ఆర్మీ కేవలం సామాన్య పౌరులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉగ్రవాదులను మాత్రమే ఏరిపారేసిందని దీనిపై ఇండియన్ ఆర్మీ తీసుకున్న చాకచక్య నిర్ణయానికి ఇతర దేశాలు సైతం ఆహ్వానించదగ్గదని అభివర్ణించారు. ఇకపై పాకిస్తాన్ మరియు ఉగ్రవాదులు సైతం భారత్ పై దాడి చేయాలంటే ఎన్నో మార్లు ఆలోచించాలని తెలిపారు.

## సూగురు అంగన్వాడి కేంద్రంలో కిషోర్ వికాసం పై
# వేసవి శిక్షణ కార్యక్రమం

**హిందూపురం మే 09సూర్య న్యూస్ :** స్థానిక పట్టణంలోని సూగురు అంగన్వాడి కేంద్రంలో హిందూపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ శాంతి ఆదేశాల మేరకు



,సూపర్వైజర్ అనిత సూచన మేరకు , వార్డ్ మహిళా సంరక్షణ కార్యదర్శి ఆధ్వర్యంలో శుక్రవారం కిషోర్ బాలికల వికాసం పై వేసవి శిక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిషోర్ బాలికలు మే రెండు నుండి జూన్ 10 వరకు జరిగే వేసవి శిక్షణ కార్యక్రమాలను సద్విని చేసుకోవాలని తెలిపారు, అదేవిధంగా కౌమార విద్య, పౌష్టిక ఆహారం, పరిశుభ్రత, పోక్స్ చట్టం, ప్రేమ పేరిట మోసపోవద్దని, బాల్య వివాహ నిషేధ చట్టం, ఆత్మ సంరక్షణ, యోగ, దిశా యాప్ ,సైబర్ నేరాలపై కిషోర్ బాలికలకు, మహిళలకు అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో మహిళ సంరక్షణ కార్యదర్శి కల్పన ,అంగనవాడి కార్యకర్త అమృతవల్లి, ఏఎన్ఎం యశోద , ఆశ వర్కర్ జ్యోతి, కిషోర్ బాలికలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ జయహొ

### ఆపరేషన్ సింధూర్ పై హర్షం వ్యక్తం చేసిన వైసిపి సీనియర్ నాయకులు సద్దల చంద్రశేఖర్ రెడ్డి

**నంద్యాల మే 09 సూర్య న్యూస్:** ఉగ్రవాదాన్ని అంతం చేయడమే ప్రధాని నరేంద్ర మోడీ పంతమని వైసిపి సీనియర్ నాయకులు సద్దల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం



పత్రిక ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ పాక్ ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సింధూర్ పేరిట చేసిన దాడులను రాజకీయ పార్టీలకు అతీతంగా స్వాగతిస్తున్నా మని ఆపరేషన్ సిందూర్ విజయంతో భారతదేశ సైనికుల సత్తా ప్రపంచానికి మరోసారి తెలిసిందని అన్నారు. టెర్రరిస్టు స్థావరాలపై మన దేశ సైనికులు చేసిన దాడి దృశ్యాలను ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారని తెలిపారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వం కోసం మోడీ అనుసరిస్తున్న విధానాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సింధూర్ దాడులతో ఉగ్రవాదులకు భారత్ తీవ్ర హెచ్చరికలు జారీ చేసిందని అన్నారు. ఉగ్రవాదం ఏ స్థాయిలో ఉన్న అణచివేసేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉండడం విశేషమని పహల్గాం కిరాతక దాడి దేశ ప్రజలను కలచివేసిందని, కిరాతక ఉగ్రవాదులను అణచివేసే దిశగా ప్రభుత్వం దాడులు నిర్వహించటం అభినందనీయమన్నారు. అమాయకులపై దాడి చేసిన ఉగ్రవాదులను, అంతమెందించేలా భారత్ చేసిన దాడులకు ప్రపంచ దేశాలన్నీ మద్దతు తెలపటం, మన భారతదేశానికే గర్వకారణం అన్నారు. సాధారణ పౌరులకు హాని కలిగించకుండా దాడులు చేసి ముష్కరులకు సరైన సమాధానం ఇచ్చిందని తెలిపారు. ఉగ్రవాదుల స్థావరాలపై ప్రజలకు హాని కలగకుండా ఖచ్చితమైన ప్రాంతాల్లో దాడులు చేయడం మన దేశ టెక్నాలజీ, శక్తి సామర్థ్యాలు ప్రపంచ దేశాలకు తెలిశాయని అన్నారు. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి దేశంలో అంతర్గత కలహాలు సృష్టించాలని ప్రయత్నించిన పాక్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలను భారత ప్రజలు కుల మతాలకతీతంగా సమైక్యంగా ఆపరేషన్ సింధూరతో తిప్పి కొట్టారని తెలిపారు.

## ఆంజినేయుడి ఆదారం అక్షరాల
# లక్షరూపాయలు

**చౌడేపల్లి మే0 9 సూర్య న్యూస్ :** మండలం లోని వెంగళపల్లి గ్రామపంచాయతీ లో వెలసి ఉన్న లక్ష్మీనరసింహాస్వామి, రాజనాల బండ ప్రసన్న వీరాంజనేయ స్వామి వారి హుండీ



లెక్కింపుశుక్రవారం జరిగినది. ఈ కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం కి చెందిన సూపరింటెండెంట్ నాగేంద్ర బాబు లెక్కింపు జరిగినది. హుండీ ఆదాయం ద్వారా దేవస్థానంకు ఒకలక్షా ఆరువందల డెబ్బై రూపాయలు వచ్చినట్లు సూపరింటెండెంట్ నాగేంద్ర బాబు తెలియజేశారు.

## దేశ రక్షణకు ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్ కు ఘనంగా నివాళులు అర్పించిన
# రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు

**కర్నూలు బ్యూరో మే 09సూర్య న్యూస్:** దేశ రక్షణకు ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్ కు రాష్ట్ర







ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం అనంతపురం జిల్లా పర్యటన అనంతరం సాయంత్రం 5.55 గంటలకు కర్నూలు ఎయిర్ పోర్ట్ చేరుకున్న ముఖ్యమంత్రి కర్నూలు ఎయిర్ పోర్ట్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితాండ పంచాయతీకి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ నివాళులు అర్పించే కార్యక్రమంలో పాల్గొన్నారు..వీర మరణం పొందిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రార్థిస్తూ, వారి చిత్రపటం ముందు పుష్పగుచ్ఛాన్ని ఉంచి, ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి తో పాటు ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్, డీఐజీ కోయ ప్రవీణ్, నంద్యాల జిల్లా ఎస్పీ, కర్నూలు జిల్లా ఇంచార్జి ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ తదితరులు కూడా వీర సైనికుడు మురళీ నాయక్ కు నివాళులు అర్పించారు. అనంతరం కర్నూలు ఎయిర్ పోర్టు నుండి ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్ళారు.

## భారత సైన్యం స్థైర్యం నిమిత్తం
# శ్రీ దుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు

**విజయవాడ మే 10 సూర్య న్యూస్** సకల లోకములకు,త్రిమూర్తులకు, దేవతలకు శక్తి అనుగ్రహించేది జగన్మాత దుర్గాదేవి అని పురాణాలు పేర్కొన్న రీతిగా భారతదేశ రక్షణ



కోసం అహర్నిశలు శ్రమిస్తున్న త్రివిధ దళాలైన భారతసైన్యంకి మరింత శక్తి, స్థైర్యం అనుగ్రహించాలని ఈ సమయంలో దేశ క్షేమం కోసం వివిధ ప్రణాళికలు రూపొందిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వఅధికార యంత్రాంగ ములకు అదనపు శక్తి యుక్తులు అనుగ్రహించాలని ఇంద్రకీలాద్రి పై కొలువైన శ్రీ కనకదుర్గమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ వి. కె. శీనానాయక్ తెలిపారు.దేశ క్షేమం, సకల పౌరుల భద్రత నిమిత్తం దేవస్థానం తరపున శ్రీ అమ్మవారిని వేడుకున్నట్లు ఈ వో తెలియజేశారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం సెట్ - 2025 నందు సాధించిన
# ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి నందేష

**హొళగుంద మే 09 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి పరీక్షల అనంతరం ప్రభుత్వం నిర్వహించిన డాక్టర్ బి.ఆర్



అంబేద్కర్ గురుకులం (బిఆర్ఏజీసెట్) - 2025 ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. ఈ ఫలితాలలో మండల కేంద్రానికి చెందిన ఎన్ఎస్ సందేశ మొదటగా పదవ తరగతి పరీక్షలలోను ఉత్తీర్ణత సాధించి మండల టాపర్గా నిలిచిన ఎన్ ఎస్ సందేశ, శుక్రవారం విడుదలైన బిఆర్ఏజీసెట్ - 2025 ఫలితాల నందు స్టేట్ ఫస్ట్ ర్యాంకు గానూ, జండర్ ర్యాంక్ నందు 2వర్యాంకు,జనరల్ ర్యాంకు నందు 5వ స్థానంలోనూ, సాధించి గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉత్తీర్ణత సాధించి అబ్బురపరిచాడు.బిఆర్ఏజీసెట్ - 2025 పరీక్షలలో వంద మార్కులకు గాను 88.75 మార్కులను సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ గా నిలవటంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్, అలాగే ఉపాధ్యాయ, ఉపాధ్యాయనీలు ఆ విద్యార్థిని అభినందించారు. అలాగే వారి తల్లిదండ్రులకు సైతం శుభాభివందనాలు తెలిపారు. అలాగే గ్రామీణ స్థాయి నుండి అత్యుత్తమ ప్రతిభను సాధించి రాష్ట్రంలోనే ఎంతో పేరు ప్రఖ్యాతలు సాధించిన ఎన్ఎస్ సందేశ ఉన్నత విద్యా లోనూ అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని అలాగే పుట్టిన గ్రామానికి చదివిన పాఠశాల తో పాటు ఇతర కళాశాలలకు సైతం మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మురళి నాయక్ వీరమరణం

### జమ్ము కాశ్మీర్ లో చొరబాటుదారుల కాల్పుల్లో మృతి


**విజయవాడ మే 09 సూర్య న్యూస్** ఉమ్మడి అనంతపురం జిల్లా గోరంట్ల మండలం గడ్డంతండా పంచాయితీ కళ్ళు తొండాకు చెందిన మురళి నాయక్ జమ్మూ కాశ్మీర్ లో వీరమరణం పొందారు. కుటుంబ సభ్యులకు శుక్రవారం ఉదయం సమాచారం అందజేశారు ఆర్మీ అధికారులు. సరిహద్దుల్లో చోరపాటు దారుల కాల్పుల్లో ఆయన మృతి చెందినట్లు అధికారులు వారికి తెలియజేశారు. 2022లో అగ్నివీటి జవాన్



గా సైన్యంలో చేరిన మురళి నాయక్ రెండు రోజుల క్రితం వరకు నాశిక్ లో విధులు నిర్వహిస్తున్నారు. భారత్ పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఆర్మీ అధికారులు ఆయన్ను నాసిక్ నుంచి జమ్మూ కాశ్మీర్ కు పిలిపించారు. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున చోరపాటు దారులు కాల్పుల్లో మురళి నాయక్ మరణించారు. ఈ సమాచారం తెలియజేయడంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మరోవైపు మురళి నాయక్ తల్లిదండ్రులకు సీఎం చంద్రబాబు ఫోన్ లో పరమార్శించారు. మంత్రి సవిత కల్లి తండాకు వెళ్లి తల్లిదండ్రులను ఓదార్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఐదు లక్షల చెక్కును మురళి నాయక్ తల్లిదండ్రులకు హామీ అందజేశారు.

## 35వ నేషనల్ కేనోయ్ ఛాంపియన్ షిప్ లో కాంస్యం సాధించిన వర్షితను
# అభినందించిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

**విజయవాడ మే 10 సూర్య న్యూస్** భోపాల్ లో లోయర్ లేక్ వేదికగా ఏప్రిల్ 24 నుండి ఏప్రిల్ 28 వరకు నిర్వహించిన 35వ నేషనల్ కెనోయ్ స్ప్రింట్ ఛాంపియన్షిప్ లో క్యాంసం



పతకాన్ని సాధించిన అథ్లెట్ గొలుగూరి వర్షిత ను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అభినందిం చారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో అథ్లేట్ గొలుగూరి వర్షిత తన తండ్రి రాజేష్ రెడ్డి తో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాద పూర్వకంగా శుక్రవారం కలవటం జరిగింది. ఈ సందర్భంగా వర్షితను ఎంపి కేశినేని శివనాథ్ శాలువాతో సత్కరించారు. తను సబ్ జూనియర్ కే4 500 మీటర్ల విభాగంలో ఒడిషా జట్టుకు ప్రాతినిధ్యం వహించి తృతీయ స్థానం సాధించినట్లు ఎంపి కేశినేని శివనాథ్ కు వర్షిత తెలియజేసింది. పటమటలోని ఎన్.ఎస్.ఎం పబ్లిక్ స్కూల్ లో ఎనిమిదో తరగతి చదువుతోన్న వర్షిత చదువుల్లో, అథ్లెట్ గా రాణించి భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాలని ఎంపి కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పి.నాగేశ్వరరావు, విజయ కృష్ణ సూపర్ బజార్ చైర్మన్ వెలగ సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించండి

### మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపట్టండి...జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల మే 09సూర్య న్యూస్:** భారత ప్రభుత్వం మాదకద్రవ్యాల నియంత్రణకు నషా ముక్త్ భారత్ అభియాన్ అనే కార్యక్రమం ప్రవేశపెట్టిందని ఈ మేరకు మాదకద్రవ్యాలకు యువత, విద్యార్థులు బానిస కాకుండా సంపూర్ణ అవగాహన కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ అభియాన్ వార్షిక కార్యాచరణ ప్రణాళిక 2024-25 పై సమావేశం నిర్వహించారు. సమావేశంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రయిజ్ ఫాతిమా, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ రవికుమార్, డిఈఓ జనార్ధన్ రెడ్డి, డిఐఓ సునీత, ఐసిడిఎస్ పిడి లీలావతి, జువైనల్ హోం సూపరింటెండెంట్ హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ దేశంలో మత్తు పదార్థాల నివారణకు భారత ప్రభుత్వం నషా ముక్త్ భారత్ అభియాన్ అనే కార్యక్రమాన్ని 2020లో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ మేరకు మాదకద్రవ్యాల నివారణకు సంబంధిత అధికారుల నుండి నివేదికలు సేకరించి పకడ్బందీ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలన్నారు. అదే విధంగా పాఠశాల, కళాశాలలు, విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల వ్యసనాలకు బానిసైతే కలిగే దుష్ప్రభావాలపై వీడియోలు ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జన




సమూహ ముఖ్య కూడలి ప్రాంతాలలో హోర్డింగులు ఏర్పాటుతో పాటు, వాల్ పోస్టర్లు ప్రదర్శించాలన్నారు. కళాజాత బృందాల ద్వారా మత్తు పదార్థాల నియంత్రణకు అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణ కరపత్రాలు కళాశాలలోని ఆడిటోరియం, క్యాంటీన్, లైబ్రరీలలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక బృందాలను భాగస్వామ్యం చేసి మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కల్పించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాల నివారణ కోసం జూన్ 1వ తేది నుండి జూన్ 26వ తేది వరకు సంబంధిత అధికారులు బృందాలుగా వెళ్లి నిర్దేశించిన కార్యక్రమాలను చేపట్టి అవగాహన తీసుకురావాలన్నారు. మత్తు పదార్థాల నియంత్రణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకుగాను వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని డీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. బలహీన వర్గాల కాలనీల్లో తల్లిదండ్రులు మద్యం సేవిస్తే పిల్లలపై కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలన్నారు. ఏ మత్తు పదార్థం సేవిస్తే ఎలాంటి దుష్ప్రభావాలు, అనారోగ్యాలు కలుగుతాయో అన్న అంశాలపై అవగాహన తీసుకురావాలన్నారు.అనంతరం నషా ముక్త్ భారత్ అభియాన్ వార్షిక కార్యాచరణ ప్రణాళిక 2024-25లో చేర్చాల్సిన అంశాలపై డిఈఓ, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్, ఐసిడిఎస్ పిడి, జువైనల్ హోం సూపరింటెండెంట్, డిఆర్డిఎ కోఆర్డినేటర్, డిఐఓ, మెప్మా, వైద్య సిబ్బంది జిల్లా కలెక్టర్ కు వివరించారు.

సూర్య

శనివారం 10 మే, 2025

## జవాన్ వీరమరణం పొందడం చాలా బాధాకరం

**: వైకాపా మండల గౌరవ అధ్యక్షుడు టోపీ యూసుఫ్ బాషా**



**దేవనకొండ మే 09సూర్య న్యూస్:** పాకిస్తాన్ లో జరుగుతున్న యుద్ధంలో మురళి నాయక్ వీరమరణం పొందడం బాధాకరమని వైకాపా మండల గౌరవ అధ్యక్షుడు టోపీ యూసుఫ్ బాషా అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం పుట్ట గుండ్లపల్లి తాండకు చెందిన మురళి నాయక్ దేశం కోసం వీరుని మరణం పొందడం మనసు కల చివేసింది అన్నారు. పాకిస్తాన్ భారత్ మధ్య జరిగిన యుద్ధంలో దేశం కోసం వీరమరణం పొందిన మురళి నాయక్ సత్యసాయి జిల్లా వాసి మురళి నాయక్ వీరమరణం తెలుగు ప్రజలకే గాక దేశ ప్రజలందరికీ స్ఫూర్తి దాయకమన్నారు.యుద్ధంలో మురళి నాయక్ ప్రదర్శించిన ధైర్య సాహసాలకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మురళి నాయక్ పవిత్ర ఆత్మకు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు.

### పదకొండవ వార్డు మోడల్ కాలనీలో

## బోరు బావి మోటర్ రిపేరి



**హిందూపురం మే 09 సూర్య న్యూస్:** హిందూపురం 11వ వార్డు మోడల్ కాలనీ నందు వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి చొరవతో సంబంధిత అధికారులతో మాట్లాడి బోరుబావి మోటర్ ను రిపేర్ చేయించడం జరిగినది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు రమేష్ రెడ్డి దగ్గరుండి బోరుబావి మోటర్ మరమ్మత్తు పనులు చేయించారు ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడిగిన వెంటనే స్పందించి రిపేర్ చేయించి సమస్యను పరిష్కరించినందుకు ఎన్డీఏ కూటమి హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి. ఈ. రమేష్ ,కమిషనర్ సంఘం శ్రీనివాస్ , ఏఈ జనార్దన్ , వాటర్ డిపార్ట్మెంట్ మున్సిపల్ సిబ్బందికి ప్రతి ఒక్కరికి మోడల్ కాలనీ ప్రజల తరఫున పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ ఫిట్టర్ శంకర్, సంతోష్,అవులప్ప, నటరాజ్,గంగాధర్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### గృహ నిర్మాణ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన

## మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు

**యాడికి మే 09 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ భవనం ఎదుట నూతన గృహ నిర్మాణ శాఖ కార్యాలయాన్ని యాడికి టిడిపి మండల కన్వీనర్






గొర్తి రుద్రమ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా రుద్రమ నాయుడు మాట్లాడుతూ నూతన గృహ నిర్మాణం కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని హౌసింగ్ జేఈ లోకేష్ ను కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ జేఈ లోకేష్, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేశ్వరి, వర్క్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ రఫీ పట్టణ అధ్యక్షులు వెలిగండ్ల ఆదినారాయణ, ఐ టి డి పి అధ్యక్షులు నరసింహ చౌదరి,బీసీ అధ్యక్షులు తీరంపురం నీలకంఠ, గుండా నారాయణస్వామి, కోడూరు నీలకంఠేశ్వర్ రెడ్డి, హాజీ మస్తాన్, భాష, ఎలక్ట్రిషన్ రహంతుల్లా, వెంకటేష్, తిప్పారెడ్డిపల్లి ఖాదర్ వలీ, మిట్ట. హౌసింగ్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అంబులెన్స్ అందుబాటులో ఉన్నా లేదంటున్న

## 108 సిబ్బంది..!



**చౌడేపల్లి మే 09 సూర్య న్యూస్ :** ఏదైనా మెడికల్ ఎమర్జెన్సీ ఐతే 108 కు ఫోన్ చేస్తే ఎక్కడున్ననూ క్షతగాత్రులను తీసుకొని, ప్రథమ చికిత్స చేస్తూ ఆసుపత్రులకు చేర్చుతారు. అటువంటి అంబులెన్స్ వారే ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంటే ఎలా అని ప్రజలు వాపోతున్నారు. పూర్తి వివరాలలోకి వెళ్తే చౌడేపల్లి నాయునివారి పాళ్యం లో గొడవజరిగి శాంతమ్మ (45)మహిళ చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చినది,ఐతే అక్కడున్న వైద్యులు ఆమెకు ప్రథమ చికిత్స అందించి, మెరుగైన చికిత్స నిమిత్తం పుంగనూరు ఏరియా ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఐతే శాంతమ్మ చౌడేపల్లి నుండి పుంగనూరుకు వెళ్ళడానికి ఆవిడకు ఆయాసంగా ఉండటం వలన వేరేవాళ్ళు 108 కు ఫోన్ చేశారు. అక్కడ కార్యాలయం నుండి ఇప్పుడె ఎనిమిది నిమిషాలముందు అసల్ట్ కేసు తీసుకొని పుంగనూరు కు వెళ్ళారని చెప్తున్నారు ఐతే ఎవరైతే ఫోన్ లో మాట్లాడుచున్నారో అతని ముందరనే 108 ఉంది. అతను ఫోన్ లో కూడా 108 తన ముందే ఉందని చెప్తేకూడా అవతల మాట్లాడుచున్న వ్యక్తి వినడం లేదు. ఉంటే వాళ్ళతో మాట్లాడండి అని చెప్పినది. 108 ను ఎందుకు ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితులు వచ్చినప్పుడు ఉపయోగించుకోవడానికి కాదా అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సదుం నుండి బండి వచ్చేదాక ఆగుతారా అనడం ఎంతవరకు సమంజసమో చూడండి.సంసందిత అధికారులు వెంటనే విచారణ చేపట్టాలి అని బాదితులు కోరుచున్నారు.

### గుడ్డం శ్రీ రంగనాథ స్వామి ఆలయ కమిటీ

## నోటిఫికేషన్ విడుదల

**హిందూపురం మే 09 సూర్య న్యూస్** పట్టణంలో గల శ్రీ గుడ్డం రంగనాథ స్వామి దేవాలయమునకు కమిషనర్ హిందూ దేవాలయ శాఖ అమరావతి వారు నూతనముగా ధర్మకర్త లా కమిటీకి కొత్తగా నోటిఫికేషన్ జారీ చేశారు. కావున ఆసక్తి గలవారు 20 రోజుల లోపల దరఖాస్తులను భర్తీ చేసి శ్రీ సత్య సాయి జిల్లా దేవాదాయ శాఖ అధికారి వారికి కార్యాలయమునకు అందజేయవలెను ఈ దరఖాస్తు ఫారం లు సత్యసాయి జిల్లా దేవాలయ శాఖ అధికారి పుట్టపర్తి కార్యాలయంలో లభించునని ఈవో నాగేంద్రుడు ఒక ప్రకటనలో తెలిపారు.

### వైశాఖ శుద్ధ ఏకాదశి తంటికొండ శ్రీదేవి భూదేవి సమేత

# శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**అంగరంగ వైభవంగా తంటికొండ వెంకన్న కళ్యాణ మహోత్సవం**

**టిటిడి దేవస్థానం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు**

**తూర్పుగోదావరి /గోకవరం మే 09 సూర్య న్యూస్:**







ప్రతి ఏడాది జరిగే జరిగే వైశాఖ శుద్ధ ఏకాదశి తంటికొండ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగినది. వైశాఖ శుద్ధ ఏకాదశి నుండి వైశాక శుద్ధ పౌర్ణమి వరకు ప్రతి ఏడాది అత్యంత వైభవంగా ఐదు రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో తిరుపతి తిరుమల దేవస్థానం తరుపున జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ ఆయన సతీమణి మణమ్మ ఇరువురు దంపతులు వారి మనవడు అనీష్ నెహ్రూ పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. దేవస్థానం మాజీ చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర సువర్ణ తులసి దంపతులు,ఆలయ కార్య నిర్వహణ అధికారి వడ్డాది సత్యనారాయణ మరియు కూటమి నాయకులు వారికి ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమం గురువారం రాత్రి ఎంతో అంగరంగ వైభవంగా కనుల పండుగగా జరిగింది. వేద పండితులు హెూమం నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. స్వామివారు ఎదురుకోలు ఉత్సవంలో స్వామివారి గురించి, అమ్మవారి గురించి భక్తులందరూ కూడా ఎంతో గొప్పగా చెప్పుకోవడం జరిగింది. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు మా స్వామి వారని కొంతమంది, మా అమ్మవారు దివ్య సుందర రూపమణి అని కొంతమంది అమ్మవారి కోసం అయ్య వారి కోసం ఎన్నో విషయాలను ఎంతో గొప్పగా మాట్లాడుకోవడం జరిగింది. అనంతరం స్వామివారి కళ్యాణం ఎంతో అంగరంగ వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

### సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో...

## తాగునీటి సమస్య పై సమావేశం

**మంత్రాలయం మే 09సూర్య న్యూస్** మంత్రాలయం లో ఓ ప్రైవేట్ అతిధి గృహంలో సిపిఎం పార్టీ మంత్రాలయం, పెద్దకడబూరు ప్రాంతీయ కమిటీ సమావేశం సిపిఎం



నాయకులు హెచ్ జయరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బి వెంకటేశ్వర్లు ఈ తిక్కన్న హాజరై మాట్లాడారు ప్రధానంగా పెద్దక డబూరు మంత్రాలయం మండలంలో త్రాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది వెంటనే పరిష్కరించాలని వారు కోరారు అట్లాగే మంత్రాలయంలో రాఘవేంద్ర నగర్ లో ఓ హెచ్ ఆర్ ట్యాంకు కూలిపోవడం చాలా సిగ్గుచేటుగా ఉందని వారు విమర్శించారు అధికారులు కాంట్రాక్టర్లు కాసులకు కక్కుర్తి పడి నాణ్యతలేని ట్యాంకును హడావుడిగా నిర్మించి అటు ప్రజలకు నీళ్లు లేకుండా ఇటు ప్రభుత్వ ధనాన్ని వృధా చేసిన కాంట్రాక్టర్లపై అట్లాగే ట్యాంకు నిర్మాణంలో భాగస్వాములుగా ఉన్న సంబంధిత అధికారులు పై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని తిరిగి అదే స్థానంలో ప్రజలకు నీళ్లు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో త్రాగునీటి సమస్యలను పరిష్కరించేంతవరకు దశలవారీగా త్రాగునీటి సమస్యలపై పోరాటాలు చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఎం నాయకులు హనుమంతు శీను తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా చిన్నారి ఆరోగ్యం కార్యక్రమం

**శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రము లో శ్రీకారం**



**రాజమహేంద్రవరం (సిటీ) మే09సూర్య న్యూస్:** ఆహార నిస్సహయత నివారణ (Zero Hunger) & సరైన ఆరోగ్యం కోసం (Good Health - Well - Being)" తూర్పు గోదావరి జిల్లా "చిన్నారి ఆరోగ్యం కార్యక్రమానికి మే 10 శనివారం శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రము లో శ్రీకారం చుట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియ చేసారు. రాష్ట్ర పర్యటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఇతర ప్రజా ప్రతినిధులు సమక్షంలో ఈ కార్యక్రమాన్నీ ప్రారంభించనున్నట్లు తెలిపారు.గతంలో జిల్లాలో విజయవంతంగా చేపట్టిన బంగారు కొండ కార్యక్రమానికి మరింత మెరుగులు దిద్ది చిన్నారి ఆరోగ్యం కార్యక్రమం రూపకల్పన చెయ్యడం జరిగిందని పేర్కొన్నారు.

## లేబర్ కోడ్ ల రద్దు కోసం 20 న సమ్మె



**ఆలూరు (రూరల్) మే09 సూర్య న్యూస్:** లేబర్ కోడ్ లు రద్దు చేసి అంగన్వాడీ కార్మికుల సమస్యల పరిష్కారానికై అఖిల భారత కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల 20 న తలపెట్టిన సమ్మెకు సహకరించాలని సిఐటియు నాయకులు నారాయణ స్వామి కోరారు.శుక్రవారం స్థానిక సీడీపీఓ కార్యాలయం లో సూపర్ వైజర్ పద్మావతి కి విన్నతిపత్రం అందించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సమ్మెలో రాష్ట్రంలోని అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లు,మినీ వర్కర్స్ అందరూ పాల్గొనాలని కోరారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఐసిడిఎస్ బడ్జెట్ పెంచి నీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు గ్రాట్యూటీ జిఓ నెం.8 ని మార్పుచేసి పెన్షన్, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేసి మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జిఓ ఇచ్చి వేసవి సెలవులు ఇవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పెర్స్ యూనియన్ నాయకులు, జయశ్రీ,భారతి,ఫరీదా బీ,కమల, మాణిక్యమ్మ,ఈరమ్మ పాల్గొన్నారు.

### ఉగ్రవాదుల స్థావరాలపై ఇండియన్ ఆర్మీ

## ఆపరేషన్ హర్షణీయం



**ఆలూరు (రూరల్) మే09 సూర్య న్యూస్:** పాకిస్తాన్ ఉగ్రవాదులపై ఇండియన్ ఆర్మీ చేసిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం అవ్వడం హర్షణీయమని మాజీ సైనికులు అన్నారు.శుక్రవారం ఆలూరు లో మాజీ సైనికులు జై జవాన్, భారత్ మాత కి జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ సైనికులు ,శివప్రసాద్,మహేష్, మాట్లాడుతూ పాకిస్థాన్ కు ముచ్చెమటలు పట్టించిన ఇండియన్ ఆర్మీ కి అభినందనలు తెలిపారు. ఉగ్రవాద ముకలపై ఇండియన్ ఆర్మీ తీసుకున్న నిర్ణయం సరియైనదన్నారు.ఉగ్రవాదులు అనవసరంగా కాశ్మీర్ లోని పర్యాటకులు దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు దాని ప్రతీకారంగా ఆర్మీ అధికారులు ఉగ్రవాదులుకు దీటుగా గట్టిగా సమాధానం చెప్పిందన్నారు. ఆర్మీ చేసిన ఈ ఆపరేషన్ వల్ల భారతీయులకు ధైర్యం కలిగిందని మృతి చెందిన భారత్ సైనికుల ఆత్మలకు శాంతి కలగాలనీ ప్రార్థించారు.

## శ్రీశైలం లో రెడ్ అలర్ట్



**శ్రీశైలం(దేవస్థానం) మే 09 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతటా రెడ్ అలర్ట్ ప్రకటించడం తో నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి రామాంజీ నాయక్ పర్యవేక్షణలో శ్రీశైలం టెంపుల్ భద్రత మరింత కట్టు దిట్టం చేయడం జరిగిందని స్థానిక సిఐ జి.ప్రసాదరావు తెలిపారు. అలాగే భద్రతలో భాగంగా శ్రీశైలంలోని అన్ని సత్రాలను అదే విధంగా శ్రీశైలం కు వచ్చే పోయే వాహనాలను అర్ధరాత్రి శ్రీశైలం సిఐ మరియు స్పెషల్ పార్టీ పోలీసులు తనిఖీ చేయడం జరిగింది. శ్రీశైలంలో ప్రజలకు ముఖ్య గమనిక ఎప్పుడైనా ఎవరిపైనా అయినా అనుమానం వస్తే వెంటనే పోలీసు వారికి గాని సెక్యూరిటీ సిబ్బంది వారికి తెలియపరచవలెనని చెప్పడం జరిగింది.

## వ్యవసాయ శాఖ అధికారులతో అత్యవసర సమావేశం

**రైతు వద్ద ఉన్న మిగులు ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశం: శాసనసభ్యులు బత్తుల బలరాం**





**తూర్పుగోదావరి /కోరుకొండ మే09సూర్య న్యూస్:** రైతులు వద్ద ఇంకా మిగులు ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయడానికి ఏర్పాటు చేయండి. రాజానగరం నియోజకవర్గంలోని వరి పండించిన రైతులు వద్ద మిగులు ధాన్యం వివరాలు సేకరించి వెంటనే కొనుగోలుకు ఏర్పాటు చేయాలని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు కోరుకొండ ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే బలరామకృష్ణ వ్యవసాయ శాఖ అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లికార్జునరావు గారు, మూడు మండలాలకు చెందిన వ్యవసాయ శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ రైతులు వద్ద ఇంకా మిగిలి ఉన్న ధాన్యం వివరాలు సేకరించి వెంటనే కొనుగోలుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతుల వద్ద ఉన్న చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేయడానికి ఎంత టార్గెట్ అవసరమవుతుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని రైతులు వారికి ఉపయోగపడే వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమం గురించి చర్చించారు. అదేవిధంగా రైతుల అవసరాలకు అనుగుణంగా అధికారులు అందుబాటులో ఉండి తగిన విధంగా సేవలందించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ ఎంపీడీవో అశోక్ కుమార్ మూడు మండలాల వ్యవసాయ అధికారులు సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.